


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 184 | బుధవారం 18 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 184 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 18 WEDNESDAY MARCH 2026 | PAGES : 8 | Rs :2-00


## ఒకే ఒక్కడు సినిమా చూపించాడు

### 1995 చంద్రబాబుని తలపించిన లోకేష్

అమరావతి :ఒకే ఒక్కడు సినిమా చూశారా? అందులో ఆకస్మిక తనిఖీలు, తప్పుచేసిన అధికారుల స్పాట్ సస్పెన్షన్లు...ఇవన్నీ 1995 సమయంలో సీఎం చంద్రబాబు గారి పాలనాశైలిని అనుకరిస్తూ తీసిన సినిమా అని అందరికీ తెలుసు. ఇన్నేళ్ల తరువాత ఆయన కొడుకు వచ్చాడు. ఆకస్మిక తనిఖీలతో హడలెత్తించాడు. ఎన్టీఆర్ జిల్లా, మైలవరం దేవునిచెరువు తారకరామా నగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో భోజనం బాగాలేదంటూ హెడ్మాస్టర్ జాన్ పథకం ప్రకారం పిల్లలతో వీడియో తీయించి మీడియాకు వదిలారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, పిల్లలకు పెట్టే భోజనం రుచి, శుచి, పోషకవిలువలు తగ్గితే సహించేది లేదని హెచ్చరించారు. ఇది జరిగి వారం అయిపోయింది. ఉదయం



మంగళగిరి సమీపం చినకాకానిలోని మయూరి టెక్ పార్క్ భవనం ఐదో అంతస్తులో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు(ఏపీఈడీబీ) నూతన కార్యాలయాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. అక్కడి నుంచి మంత్రి షెడ్యూల్ ప్రకారం వెళ్లాల్సిన వైపు నుంచి కాన్వాయ్ మరో వైపునకు వెళ్తోంది. అందరిలో



ఆందోళన...వేగంగా వెళ్లే కాన్వాయ్ లో మంత్రి వాహనాన్ని ఇతర వాహనాలు అనుసరించాయి. మధ్యాహ్నం భోజనం బాగాలేదని పిల్లలు చెప్పిన మైలవరం తారకరామానగర్ మండలపరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు మంత్రి చేరుకున్నారు. పిల్లలతో నేరుగా మాట్లాడారు. సమస్యలు తెలుసుకున్నారు. ఇంట్లో మన పిల్లలకు పెట్టే భోజనానికి ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటామో, అంతకంటే నాణ్యమైన భోజనం విద్యార్థులకు పెట్టాలని, ఏ మాత్రం క్వాలిటీ తగ్గినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. భోజనం బాగాలేకపోతే ఎలా ఫిర్యాదు చేయాలో పిల్లలకు చెప్పారు. విద్యార్థులకు పెట్టే భోజనం మంత్రి రుచి చూశారు. హఠాత్తుగా పాఠశాలలో ప్రత్యక్షం కావడంతో మండలం నుంచి రాష్ట్రస్థాయి అధికారుల వరకూ షాక్ అయ్యారు. ఒకరి నుంచి ఒకరికి ఫోన్లు మోగుతూనే ఉన్నాయి. నాకు తెలియదు, నాకు చెప్పలేదంటూ ఒకరినొకరు నిందించుకున్నారు. రాష్ట్రం అంతా పాఠశాలల్లో ఒకటే కలకలం. మంత్రి వచ్చేంతవరకూ ఆ సమాచారం తెలియకపోవడంతో మీడియా కూడా హడావిడిగా బ్రేకింగులు వేసుకుంది.

## ఈ అమ్మాయిలు నిజం కాదు.. వారి ట్రాప్‌లో పడకండి: సజ్జనార్ హెచ్చరిక

హైదరాబాద్: “మీరు ఒంటరిగా ఉంటున్నారా, ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మాట్లాడుకోండి” అంటూ అమ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు హనీట్రాప్ చేస్తున్నారని, ఏఐ జనరేటెడ్ వీడియోల ద్వారా ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని సూచించారు. ఈమేరకు ఆయన ‘ఎక్స్’ వేదికగా యువతకు సూచన చేశారు.“ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు” అంటూ సోషల్ మీడియాలో ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్న ఈ యాడ్స్ వెనుక ఉన్నది తీయటి మాటలు కాదని, నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని పేర్కొన్నారు. ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదని, అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలు అని తెలిపారు.మాయమాటలకు బుట్టలోపడి వారు సూచించిన యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే ముప్పు కొనితెచ్చుకున్నట్లేనని హెచ్చరించారు. ఆ లింక్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకోగానే, మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ మొత్తం వారి అధీనంలోకి వెళ్లిపోతాయని అన్నారు. ఇక రాత్రిపూట సరదాగా మాట్లాడదామని వీడియో కాల్ చేస్తే అవతలి వైపు న్యూడ్ వీడియోలు ప్లే చేసి, స్క్రీన్‌పై ఉన్న మీ ముఖాన్ని రికార్డ్ చేస్తారని, ఆ తర్వాత దాన్ని మార్ఫింగ్ చేసి, మీ కాంటాక్ట్ లిస్ట్‌లోని బంధుమిత్రులకు పంపుతామంటూ బ్లాక్‌మెయిలింగ్ కు దిగుతారని హెచ్చరించారు.పరువు పోతుందన్న భయంతో వారు అడిగినంత ఇచ్చుకుంటూ పోతే మీ బ్యాంకు ఖాతాలు ఖాళీ అవ్వడం ఖాయమని సజ్జనార్ పేర్కొన్నారు. యూట్యూబ్,



ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఎవరూ మీకు ఊరికే స్నేహితులు కాబోరని, ఆ ఆకర్షణ వెనుక మీ డబ్బు, పరువు లాగేసే భారీ కుట్ర దాగి ఉందని గ్రహించాలని అన్నారు.క్షణికావేశంలో గుర్తుతెలియని ఫేక్ డేటింగ్, వీడియో కాలింగ్ యాప్స్ ఇన్‌స్టాల్ చేసుకుని జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. రాత్రి వేళల్లోనే ఈ యాడ్స్ దర్శనమిస్తున్నాయని... జాగ్రత్తగా ఉండండని యువతకు సూచన చేశారు. ఒకవేళ ఇప్పటికే ఎవరైనా ఇలాంటి సైబర్ వలలో చిక్కుకుంటే, పరువుపోతుందేమో అని భయపడవద్దని, వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి లేదా http://cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## జీవన్ రెడ్డి పార్టీ మార్పు అంశం.. పార్టీ నేతలకు శ్రీధర్ బాబు కీలక సూచన



హైదరాబాద్: జగిత్యాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి వ్యవహారంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జీవన్ రెడ్డి చాలా సీనియర్ నాయకుడని, అలాంటి వ్యక్తితో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేరుగా మాట్లాడాలని అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. జీవన్ రెడ్డి ఎపిసోడ్‌లో టీపీసీసీ చీఫ్ బాధ్యత తీసుకోవాలని అన్నారు.జీవన్ రెడ్డి తమ సీనియర్ నాయకుడని, తన తండ్రి సమకాలీకుడని తెలిపారు. పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశారని అన్నారు. అలాంటి నాయకుడు గురించి పార్టీ సీరియస్‌గా ఆలోచించాలని అభిప్రాయపడ్డారు. పార్టీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. ఎవరికో చెప్పి మాట్లాడిస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. ఆయనతో స్నేహం ఉండటం వేరని, కానీ పార్టీ మారే అంశంపై చొరవ తీసుకోవాల్సింది పార్టీ అధ్యక్షుడే అని అన్నారు.టీపీసీసీ అధ్యక్షుడి ఎంపిక అంశంపై కూడా ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనేది ఏఐసీసీ చూసుకుంటుందని శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా జగ్గారెడ్డి పేరును ప్రస్తావించడంపై స్పందిస్తూ, ఆయన కూడా చాలా సీనియర్ నాయకుడు అన్నారు.శ్రీధర్ బాబు ఇంకా మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా ఉన్నవాళ్లు మరో ఐదేళ్లు అధికారంలో ఉండాలని అనుకోవడంలో తప్పేముందని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు రావాలని సూచించారు. పార్టీలో కోఆర్డినేషన్ కమిటి కొత్తేమీ కాదని, కోఆర్డినేషన్ కోసమే దానిని వేస్తారని అన్నారు.

## సంజయ్ కుమార్ నాకు ఆఫర్ ఇవ్వడమేమిటి.. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను: జీవన్ రెడ్డి

హైదరాబాద్: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అసలు ఏ పార్టీలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి ప్రశ్నించారు. తనతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని అంటున్నారని, ఆయన బీఆర్ఎస్‌లో ఉన్నారని, తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఎలా అంటారని నిలదీశారు. సంజయ్ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారని స్పీకర్ చెప్పారని, కాంగ్రెస్‌లో పనిచేసేందుకు తనతో కలిసి వస్తానని సంజయ్ చెబుతున్నారని, నాకు ఆఫర్ ఇచ్చేందుకు ఆయన ఎవరని ప్రశ్నించారు.నేను పార్టీ మారుతానని సంజయ్‌కి ఏమైనా చెప్పానా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను ఏ పార్టీలో ఉన్నానో సంజయ్ కుమార్‌కు తెలియడం లేదా అని ఎద్దేవా చేశారు. అసలు తనకు పార్టీ వీడాలనే ఆలోచన కల్పించింది సంజయ్ కుమార్ కాదా అని అన్నారు. గతంలో కేసీఆర్‌తోనూ తాను కలిసి పనిచేశానని, కానీ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేమిటని ప్రశ్నించారు. అసలు సంజయ్ కుమార్ ఏ పార్టీలో ఉన్నారో తెలియదు కానీ ఆయనతో కలిసి




ఎలా పనిచేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీతో నాలుగు దశాబ్దాల అనుబంధం తెంచుకోవడం మామూలు విషయం కాదని అన్నారు. సంజయ్ చేసేదంత చేస్తూ శ్రీరంగ నీతులు చెబుతున్నారని విమర్శించారు. ఆయన మాట్లాడే మాటలు వింటుంటే ఆశ్చర్యం వేస్తోందని అన్నారు. అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, ప్రభుత్వంతో కలిసి పని చేస్తానని సంజయ్ కుమార్ చెబుతున్నారని, అందులో తప్పులేదని, కానీ కాంగ్రెస్ వ్యవహారాల్లో జోక్యం ఎందుకు చేసుకుంటున్నారో చెప్పాలని నిలదీశారు. 20 నెలలుగా సంజయ్ కుమార్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. పార్టీ మార్పు అంశం గురించి మాట్లాడుతూ, తాను ఏ నిర్ణయం తీసుకున్నా రాజ్యాంగబద్ధంగా తీసుకుంటానని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, అలాగే కొనసాగాలని భావిస్తున్నానని తెలిపారు. కానీ ఈ బంధం తెగిపోతే ఎవరేం చేయగలరని అన్నారు. కానీ ఎక్కడ ఉన్నా అంకితభావంతో పనిచేస్తానని అన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు: కేటీఆర్



హైదరాబాద్:దానం నాగేందర్ తమ పార్టీ టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా గెలుపొంది, ఆ తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శాసనసభలో ఆయన పార్టీ ఫిరాయింపులపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ స్పీకర్ ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని అన్నారు. తీర్పు తప్పుగా ఉన్నప్పటికీ, తాము స్పీకర్‌ను గౌరవిస్తున్నామని అన్నారు. పార్టీ ఫిరాయింపులకు ఆజ్యం పోసిందే కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తమ పార్టీ నాయకులపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, బాల్క సుమన్‌లపై దాడులు జరిగాయని, హరీశ్ రావు క్యాంపు కార్యాలయం, తన క్యాంపు కార్యాలయంపై కూడా దాడులు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 67 వేల ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటోందని, కానీ ఇచ్చింది 11 వేల ఉద్యోగాలే అన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జాబ్ క్యాలెండర్ ఉత్తుత్తి క్యాలెండర్ అయిందని విమర్శించారు. ఏ గ్రామంలో అయినా సంపూర్ణ రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు.ముఖ్యమంత్రి హార్వర్డ్ లో చాలా నేర్చుకున్నారని, ఆ ఖర్చును కూడా ప్రభుత్వమే భరించిందని ఎద్దేవా చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్సుమెంట్స్ ఎప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించారు. గట్టిగా అడిగితే బెదిరింపులు తప్ప ఏమీ లేదని అన్నారు. ఉచిత బస్సు పథకానికి తాము వ్యతిరేకం కాదని, కానీ బస్సులను పెంచాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క ఇటుక పెట్టలేదు కానీ కూల్చివేతలు మాత్రం జరుగుతున్నాయని అన్నారు. శారదా పీఠానికి ఇచ్చిన భూములు కూడా వదలడం లేదని అన్నారు.

## జగ్గారెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలి: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ పీసీసీ అధ్యక్ష పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన మాట్లాడుతూ, పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా చేయాలని వ్యాఖ్యానించారు. ఆయన ఎప్పుడూ ప్రజల్లో ఉండే మాస్ లీడర్ అని కితాబిచ్చారు.ఆయనకు పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పచెబితే కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు కచ్చితంగా వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. జగ్గారెడ్డి మరో పీజీఆర్ అని ప్రశంసించారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే ఆదుకుంటారని అన్నారు.ఇటీవల సంగారెడ్డిలో జరిగిన ఒక కార్యక్రమంలో కూడా జగ్గారెడ్డిపై మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ప్రశంసలు కురిపించారు. జగ్గారెడ్డి మానవత్వం ఉన్నమనిషి అని అన్నారు. ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు సహాయం అందిస్తారని అన్నారు.

# ఎడిటోరియల్

## గిరిజన కలం పలుకుతోంది

గిరిజన సంస్కృతిని పరిరక్షిస్తున్నాం అన్న పేరుతో వారికి ప్రత్యేక స్థానం ఆపాదించి వారినీ వారి ప్రాంతాలనూ ప్రత్యేక వార్తా కథనాలుగానూ, పరిశోధక అంశాలుగానూ ఎంచుకున్నాం తప్ప వారి జీవన స్థితిగతుల గురించి, వారిదైన ఆస్తిత్వం, పేదరికం, జీవన పోరాటాల గురించి ఆలోచించే తీరిక మనకు లేదు. నిన్నటిదాకా వారి గోడు వారు వ్యక్తం చేసుకునే అంత అక్షర పరిజ్ఞానం వారికి లేదు, ఉన్న క్దొ మౌఖిక సాహిత్యమూ తెలుగు జానపద సాహిత్యంలో అంతర్భాగం అయిపోయి గిరిజన సాహిత్యం అనే పలుకే లేకుండా పోయిం. ఇప్పుడిపుడే తమకు అందుబాటులో గల తెలుగు సాహిత్యం సాయంతోనే గిరిజనులు తమ భావవ్యక్తీకరణ చేయడం ఆరంభించారు. గిరిజన యువత మొదట ఆకలి బాధ తీర్చుకోవడానికి ప్రభుత్వ గిరిజన ఆవాస కేంద్రాల్లో చేరి క్రమేణా బడిబాట పట్టి వరి బువ్వ రుచితో పాటు అక్షరాల రుచి మరిగి ఉన్నత చదువులు చదివి ఉద్యోగ ఉపాధి బాట పట్టి తమలోని అక్షర జ్ఞానం సాయంగా సృజనాత్మకత పెంచుకొని రచయితలుగా రూపాంతరం చెందారు.18వ శతాబ్దం నుండే ఆలాబాద్ ప్రాంతంలో ప్రారంభమైన గిరిజన సాహిత్యం అన్ని ప్రాంతాలకు వ్యాపించినా, అదంతా గిరిజనేతరులు రాసిన "సానుభూతి గిరిజన సాహిత్యం" అనే చెప్పాలి. 21వ శతాబ్దం ప్రారంభంలో మొదలైన గిరిజన యువత సాహితీ సృజనతో గిరిజన సాహిత్యం రూపురేఖలు మారిపోయాయి. అచ్చమైన స్వానుభవ ప్రామాణిక గిరిజన సాహిత్యం మొదలైం. ఎవరి బాధ గురించి వారే చెప్పడంలో ఆ బాధ తీవ్రత పూర్తిగా తెలు స్తాయన్న, ఒకరి బాధను మరొకరు చెప్పడంలో ఆ తీవ్రత పలచబడుతుం అన్నది స్వాను భవ గిరిజన సాహితీవేత్తల వాదన. గిరిజన సమాజాన్ని విభజించుకున్నట్టే స్వానుభవ గిరిజన సాహిత్యాన్ని కూడా మైదాన ప్రాంత, అటవీ ప్రాంత గిరిజన సాహిత్యా లుగా విభజించుకోవచ్చు.మైదాన ప్రాంత గిరిజన జాతి లంబాడాలకు పి లేకపోయినా వారి సాహిత్యం తెలుగు లిపి సాయంతో వెలువడుతూ 'కేంద్ర సాహిత్య పురస్కారం' పొందే స్థాయికి చేరుకుంది. ఈ సామాజిక వర్గ గిరిజనులు విద్యాపరంగా కూడా విశేషమైన కృషి చేస్తూ విశ్వవిద్యాలయ చదువులతో పాటు పరిశోధనలు సైతం చేసి వివిధ శాఖల్లో ఉన్నత, అత్యున్నత, రంగాలలో పదవులు చేపడుతున్నారు. సృజన రంగంలో కూడా విశేషంగా కృషి చేస్తున్నారు. నిజామాబాద్‌కు చెందిన సునావత్ రమేష్ కార్తీక్ నాయక్ తమ లంబాడా కుటుంబాల్లో నిత్యం చూసే సంఘటనలనే కథా వస్తువులుగా చేసుకుని వారి సంస్కృతీ సాంప్రదాయాలను ప్రపంచానికి చెప్పాలనే లక్ష్యంతో గోర్ బంజారా కథలను చక్కని శైలిలో అక్షరీకరించి 'ఢావ్లో' (విషాదగీతం) అనే కథా సంపుటి రాశాడు. 26ఏళ్ల వయసులోనే 2024 కేంద్ర సాహిత్య యువ పురస్కారాన్ని పొందిన తొ గిరిజన యువరచయితగా చరిత్రలో నిచాడు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యుడు గోనా నాయక్ తన జీవిత చిత్రాన్ని కావ్యంగా రాసిన 'బతుకు' (2022) దీర్ఘ కవిత తొ బంజారా గిరిజన దీర్ఘ కవితగా నిచింది. వీరు విశ్వవిద్యాలయ స్థాయిలో లంబాడ భాషా వికాసం కోసం విశేషమైన కృషి చేస్తున్నారు.గిరిజన తొ మహిళా ఉపకులపతిగా, పరిశోధకురాలిగా నిచిన ఆచార్య సూర్యాధనుంజయ్ 'నల్లగొండ జిల్లా బంజారా సాహిత్యం జీవన చిత్రణ'పై పరిశోధన చేశారు. 'బంజారా నానీలు', 'కొంగు బంగారం' వంటి రచనలు చేశారు. 'కాక్లా' (2008) బంజారా కథతో ప్రసిద్ధి పొందిన తొ బంజారా కథకుడు భూక్యా తిరుపతి కూడా కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యుడే. మరికొందరు బంజారా యువత కూడా తమ లంబాడా సాహితీ వికాసం కోసం కృషి చేస్తున్నారు.రాయలసీమకు చెందిన ఎరుకల సామాజిక వర్గ తొలి గిరిజన రచయితగా పలమనేరు బాలాజీ పేరు చెప్పాలి. ఉద్యోగరీత్యా మండల అభివృద్ధి అధికారిగా ఉంటూనే రచయితగా కృషి చేస్తున్నారు. 1991లోనే కథారచనకు శ్రీకారం చుట్టినా, మొదట సాధారణ సామాజిక అంశాల కథలు రాసిన తర్వాత తమ సామాజిక వర్గ నేపథ్య కథలు రాయటం మొదలుపెట్టారు. 2009లో 'గది లోపలి గోడ' అనే తొలి గిరిజన కథ రాశారు, అనంతరం 'ఏకలవ్య కాలనీ' (2024) పేరుతో పూర్తి గిరిజన కథా సంపుటి ప్రచురించారు. నెల్లూరు ప్రాంతానికి చెంన ఉపన్యాసకుడు వర్ధమాన గిరిజన కథా రచయిత, పరిశోధకుడు పులి చెంచయ్య తమ యానా గిరిజన జీవితాల వాస్తవ చిత్రాలను కథలుగా వెలువరిస్తున్నారు.సవర గిరిజన నేపథ్యం నుంచి వచ్చిన ఆంగ్ల భాష అధ్యాపకుడు మల్లిపురం జగదీష్ ఉత్తరాంధ్ర గిరిజన జీవితాలను అద్దం పడుతూ అనేక కథలు కవితలు రాసి తొలి సవర గిరిజన కథకునిగా నిచారు. ఆయన రాసిన 'అక్షరాల దారిలో' (2000) తొ గిరిజన కథ కాగా, పిదప 'శిలకోల' (2011), 'గురి' (2018) సంపూర్ణ గిరిజన కథా సంపుటాలు, 'దుర్ల' అనే కవితా సంపుటి రాశారు.పాల్వంచకు చెంన కోయ గిరిజన ఉపాధ్యాయని, తొలి గిరిజన మహిళ కథా రచయిత్రి పద్దం అనసూయ తెలుగు భాషపై పట్టు సాధించి చిన్నతనంలో అమ్మమ్మ చెప్పిన కథల ప్రేరణతో, తమ సంస్కృతి సాంప్రదాయాలే వస్తువులుగా కథలు రాస్తూ 'చప్పుడు' (2019) కథా సంపుటి వెలువరించారు. కేవలం కథలు రాయడమే కాక గిరిజన భాషల అనువాద కార్యశాలల్లో, సెమినార్లలో పాల్గొంటూ తమ గిరిజన సంస్కృతి గొంతును వినిపిస్తున్నారు.మానుకోటకు చెందిన అధ్యాపక గిరిజన కవి పెనుక ప్రభాకర్ అచ్చంగా గిరిజన సంస్కృతి సమాజాల నేపథ్యంలో కవితలు రాసి 'తూతకొమ్ము' (2023) కవితా సంపుటి ప్రచురించి తొలి గిరిజన కవిగా నిచారు. వరంగల్ ప్రాంతానికి చెందిన మరో కోయ గిరిజన కవయిత్రి, అధ్యాపకురాలు కుంజా కళ్యాణి "నా భాషలోనే రాస్తాను, నా గొంతులోనే పలుకుతాను" అంటూ 'కంకపొద' (2024) కవితా సంపుటి ప్రచురించి తొ గిరిజన కవయిత్రి అయ్యారు.వ్యాస ప్రక్రియలో విశేష కృషి చేస్తున్న తొలి కోయ గిరిజన వ్యాస రచయిత గుమ్మడి లక్ష్మీనారాయణ. మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన వీరు వృత్తిరీత్యా మండల విద్యాధికారిగా సేవలు అందిస్తూనే... రచయితగా తమ సామాజిక వర్గపు మూలాలను వెతుకుతున్నారు. 'ఇప్పటికీ ఆదివాసులు వెనకడుగే...' అనే వ్యాసం 1998లో ప్రచురితమైం మొదలు వందలాది వ్యాసాలు రాశారు. 'ఆయోధులు అజరామరులు' (2021), 'అనంతయానం' (2024) అనే వ్యాస సంపుటాలు ప్రచురించారు. తాడ్వాయికి చెందిన కోయ గిరిజన సహోదరులు మైపతి సంతోష్, డాక్టర్ మైపతి అరుణ్‌లు తమ జాతికి చెందిన మూలాల గురించి విస్తృత స్థాయిలో పరిశోధనలు, క్షేత్ర పర్యటనలు చేస్తూ తమ గిరిజన సాహిత్యానికి ప్రామాణికత చేకూర్చే పనిలో నిమగ్నమయ్యారు. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైన సంతోష్ 'నాగ పున్నమి' (2016), 'కోయ భాషా నిఘంటువు' (2018), 'కోయలిపి' (2019), పుస్తకాలు వెలువరించగా, పరిశోధక విద్యార్థి అరుణ్ 'ఆదివాసి జీవన విధ్వంసం' (2018), 'సమ్మక్క సారలమ్మ పూర్వ చరిత్ర' (2020) అనే ప్రామాణిక పుస్తకాలు రాసి మేడారం సమ్మక్క సారక్కల అసలు చరిత్ర ఆధారాలతో అంంచే కృషి చేస్తున్నారు.మొదట్లో గిరిజనేతరులు రాసిన

# పక్కా గృహాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలి: కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 17:
ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొణిజేటి చేనేతపురి గ్రామాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. పక్కాగృహాల నిర్మాణానికి ప్రభుత్వమే నిధులు ఇస్తున్నప్పటికీ లబ్ధిదారులు నిర్మాణాలలో జాప్యంపై కలెక్టర్ ఆరా తీశారు. ఉగాది నాటికి రెండున్నర లక్ష గృహప్రవేశాలు జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు లబ్దిదారులు గుర్తించాలన్నారు. జిల్లాలో 6,481 పక్కా గృహాలు నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలని ప్రభుత్వం సూచించిందన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాలు పురోగతి లేకపోవడంపై ఆయన క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. లబ్ధిదారులతోనూ ఆయన మాట్లాడారు. నిర్మాణాలలో జరుగుతున్న జాప్యంపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేటపాలెం మండలం చేనేతపురి గ్రామంలో 254 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఇప్పటివరకు 181 గృహాల నిర్మాణం మాత్రమే పూర్తికాగా, మిగిలినవి వివిధ దశల్లో నిర్మాణాలు నిలిచిపోవడంపై పరిశీలించారు. చేనేతపురి గ్రామంలో అర్ధాంతరంగా నిలిచిన గృహ నిర్మాణాల లబ్ధిదారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. దేశాయిపేటకు చెందిన పి. లక్ష్మీరమాదేవికి గత కొంతకాలం క్రితం పక్కా గృహాన్ని ప్రభుత్వం మంజూరు చేయగా స్లాబ్ దశ వరకు ఆమె నిర్మించిన గృహాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు రూ. 1.10 లక్షల నగదు ఇచ్చినప్పటికీ పూర్తి చేయకపోవడంపై ఆరా తీశారు. కుటుంబంలో ఇద్దరు అనారోగ్యంతో బాధపడుతున్నారని, అందుకే నిర్మించలేకపోయామని ఆమె కలెక్టర్ కు వివరించారు. ఆర్థిక సమస్యలు మొదలవడంతో పనులు నిలిచిపోయాయని, ఇప్పుడిప్పుడే సమస్యలు తీరుతున్నాయన్నారు. రూ. 1.50 లక్షలు ఉంటే గృహం పూర్తవుతుందని, త్వరలో నిర్మించుకుంటామని ఆమె వివరించారు. సమీపంలో నివాసం ఉంటున్న లబ్ధిదారులు మాకు తాగునీరు రావడంలేదని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తాగునీటి సౌకర్యం కల్పిస్తే మరి కొంతమంది ఇక్కడ నివాసం ఉంటారని ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ తక్షణమే ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను పిలిపించి మాట్లాడారు. పైప్ లైన్లు దెబ్బతినడం ద్వారానే నీళ్లు రావడంలేదని సంబంధిత ఏఇ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తక్షణమే పైపులైన్లు మరమ్మతులు చేసి నీరు సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట ఆర్డిఓ టి. చంద్రశేఖర్, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, డిఈ, ఏఈలు, తహసిల్దార్ గీతారాణి, తదితరులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వం మొదటి నుండి దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోంది : డా. గొట్టిపాటి లక్ష్మీ

రాయల్ జర్నలిజం ( దర్శి) మార్చి 17 :రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దివ్యాంగుల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావడానికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఉచిత ప్రయాణం వర్తించనుందని వెల్లడించారు.ఈ పథకాన్ని మార్చి 18న ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని కేవలం రెండు నెలల్లోనే అమలు చేయడం ముఖ్యమంత్రి కట్టుబాటుకు నిదర్శనమన్నారు.ప్రస్తుతం కొన్ని బస్సుల్లో 50 శాతం రాయితీ మాత్రమే ఉన్నప్పటికీ, ఇప్పుడు చాలా సేవల్లో పూర్తిస్థాయి ఉచిత ప్రయాణం అందించడం ద్వారా దివ్యాంగులకు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు.



మిగిలిన నాన్‌స్టాప్, సప్తగిరి, అల్ట్రా డీలక్స్, అంతర్రాష్ట్ర సర్వీసుల్లో ఇప్పటికే ఉన్న రాయితీలు కొనసాగుతాయని చెప్పారు.రాష్ట్రంలో సుమారు 11 లక్షల మంది దివ్యాంగులు ఉన్నప్పటికీ, అందులో కేవలం 2 లక్షల మంది మాత్రమే పాస్ వినియోగించుకుంటున్నారని, తాజా నిర్ణయంతో మరింత మంది ఈ సదుపాయం పొందగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, గతంలో ప్రత్యేక రుణాలు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు కల్పించిం దని గుర్తుచేశారు.దివ్యాంగుల పింఛన్లు గణనీయంగా పెంచి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచిన ఘనత కూడా టీడీపీదేనని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల పింఛన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచడం ద్వారా వారికి మరింత భరోసా కల్పించిందని తెలిపారు. మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల కోసం భారీగా బడ్జెట్ కేటాయింపులు చేయడం ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.గత ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలను పట్టించుకోలేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారికి సమాన అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు.

# జల సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత త్రాగు నీరు

రాయల్ జర్నలిజం (ఒంగోలు) మార్చి 17 : ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా అన్నీ చర్యలు తీసుకోవడంతో పాటు రానున్న వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడకుండా చేపడుతున్న చర్యలపై హబిటేషన్ వారీగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, డ్వామా తదితర శాఖల అధికారులతో సమావేశమై, రానున్న వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై, జల సురక్షా కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా చేపడుతున్న చర్యల పురోగతిపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా గత డిసెంబర్ మాసంలో జిల్లా వ్యాప్తంగా జల సురక్ష మాసం నిర్వహించి ట్యాంకుల క్లీనింగ్, ట్యాప్స్, బోర్ వెల్స్ మరమత్తులు, ఫిల్టర్ బెడ్స్ మార్చడం, వాటర్ టెస్టింగ్ వంటి కార్యక్రమాలు మిషన్ మోడ్ లో చేపట్టడం జరిగిందన్నారు. అదే విధానాన్ని కొనసాగిస్తూ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వేసవి లో ట్యాంక్స్ , ఫీడర్ కెనాల్స్ పూడిక తీత, జంగిల్ క్లియరెన్స్ వంటి కార్యక్రమాలను చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా లోని అన్నీ గ్రామా పంచాయతీల్లో ఎంత నీరు అందుబాటులో వుంది, ఎంత నీటిని వినియోగించడం జరుగుచున్నది, ఇంకా ఎంత నీటి అవసరం వుంది తదితర విషయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి హబిటేషన్ వారీగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ప్రభుత్వ, ప్రవేటు ఆర్ ఓ ప్లాంట్స్ ఎన్ని ఉన్నాయి, ప్రజలు ఎంత మోతాదులో బబుల్ వాటర్ ను వినియోగిస్తున్నారు తదితర వివరాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్



ఎస్ఈ నాగేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డిపిఓ వెంకటేశ్వర రావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త అంకిత భావంతో కృషి చేయాలి: ఎం ఎల్ ఎ. ముత్తుమల అశోక్ రెడ్డి.



రాయల్ జర్నలిజం ( గిద్దలూరు) మార్చి 17 : స్థానిక సంస్థల ఎన్నికలకు , సన్నద్ధం కావాలని పిలుపు ఇచ్చిన ఎమ్మెల్యే ముత్తుములమా ర్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అందరూ సమిష్టిగా సన్నద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు నియోజకవర్గ నాయకులకు పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి వివరించి , అమలు చేస్తున్న విధానాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని నాయకులకు సూచించారు. ప్రస్తుతం " రైతన్న – మీకోసం " అనే కార్యక్రమంలో భాగంగా ప్రతీ రైతు సంకేమం, పి.యం కిసాన్ నిధులు మంజూరు అయినది, లేనిది తెలుసుకొని ఏదైనా సాంకేతిక సమస్య ఉంటే వారికి తగిన సూచన చేసి అధికారుల దృష్టికి తీసుకోని వెళ్లాలి, త్వరితగతిన పూర్తి జరిగేలా చూడాలి అని నాయకులకు తెలిపారు తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ లు వైస్ చైర్మన్ లు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ , వైస్ చైర్మన్ లు , మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ లు, పట్టణ అధ్యక్షుడు , కౌన్సిలర్ లు, వార్డు ఇంచార్జ్, తదితర నాయకులు పాల్గొన్నారు

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# స్థానికంగా ఉద్యోగావకాశాల కల్పనకు ప్రభుత్వం కట్టుబాటు: ఎమ్మెల్యే కొండయ్య



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 17:
స్థానికంగా ఉద్యోగావకాశాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చీరాల ఎమ్మెల్యే ఎం ఎం. కొండయ్య తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో చీరాలలోని ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూలులో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ మేళాలో మొత్తం 21 కంపెనీలు పాల్గొని వివిధ విభాగాల్లో నియామకాలకు అవకాశాలు అందించాయి. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న 700 మందికి పైగా నిరుద్యోగ యువతి, యువకులు ఇంటర్వ్యూలకు హాజరై భారీగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ యువతకు స్థానికంగా ఉద్యోగ అవకశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 1800 మంది నిరుద్యోగ యువతి యువకులు ఉద్యోగాలు సాధించారని ఎమ్మెల్యే కొండయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సుబ్బయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం హైస్కూల్లో మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరును ఎమ్మెల్యే కొండయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆహార పదార్ధాల నాణ్యతను పరిశీలించారు. అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం మెనూ రుచికరంగా, నాణ్యతయుతంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ సాల్మన్ రాజు, టీచర్లను ఎమ్మెల్యే అభినందించారు.



# గోమాతలను కాపాడండి

రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 17:



గోమాతలను అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుని గోమాతలను కాపాడాలని చీరాల గోపరిరక్షణ సమితి ప్రతినిధులు అధికారులను డిమాండ్ చేశారు. చీరాల మున్సిపాలిటీ పేరాల నందలి వేణుగోపాల స్వామి గుడి వెనక మంగళవారం కొందరు వ్యక్తులు ఒక గోమాతను ఘోరంగా ఇబ్బంది పెడుతూ వ్యానులో ఎక్కించుకొని తీసుకొని వెళ్లడానికి ప్రయత్నిస్తుండగా గమనించిన గో బంధువులు, గోభక్తులు, గోపరిరక్షకులు వెంటనే ఎక్కడికి తీసుకెళు తున్నారని అడగడంతో సరైన సమాధానం చెప్పకుండా అక్కడినుండి పారిపోవడానికి ప్రయత్నించగా వాళ్ళని ఆపడానికి ప్రయత్నిస్తూ 112 పోలీస్ కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా వెంటనే చీరాల టూ టౌన్ సిబ్బంది అక్కడి వచ్చేలోపే వ్యాన్ తో సహా వచ్చిన వారు పారిపోవడం జరిగింది. నిజ నిర్ధారణ చేసి ముున్ముందు గోమాతలను అక్రమంగా తరలించే వ్యక్తులను గుర్తించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకుని గోమాతలను కాపాడవలసిందిగా చీరాల నియోజకవర్గ అధికారులను గోపరిరక్షణ సమితి ప్రతినిధులు కోరారు.




# ఘనంగా ఇఫ్తార్ విందు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 17:
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని దేశాయిపేట పంచాయతీ రామానగర్‌లోని ఆబాద్ నగర్ నందు సోమవారం రాత్రి ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొని ప్రత్యేక ప్రర్ధనలు చేసి ముస్లిం సోదరులకు ప్రేమతో ఇఫ్తార్ విందును వడ్డించారు. అనంతరం వారితో కలిసి విందు ఆరగించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మౌలానా మూఫ్తి ప్రత్యేకంగా దువా చేశారు. సుభాని అల్ మష్ కురి మాట్లాడుతూ రంజాన్ అంటే సమానత్వం, ఐక్యత అని, పేదవాని ఆకలి తీర్చడమే ఇస్లాం ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. ఈ రంజాన్ మాసంలో ఫిత్రాలు, జకాత్లు పేదలకు దానధర్మాలు చేయడం ఉత్తమమని అన్నారు. ఎమ్మెల్యే ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని సుభాని అల్ మష్ కురి ప్రత్యేకంగా దువా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనమని, ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థిస్తున్నానని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరం కలిసిమెలిసి ఉండటమే ప్రధాన లక్ష్యం అని పేర్కొంటూ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. షేక్ ఖాజా ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సయ్యద్ షకీల్, సయ్యద్ వసీం, షేక్ ఖదీర్ భాష అలియాస్ ఖజ్జి, వేటపాలెం మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ మాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, షేక్ మక్బూల్, షేక్ యాకుబ్ జానీ, షేక్ దావూద్ జానీ, షేక్ షంషుద్దీన్, ఎండి సాలెహ, కూటమి నాయకులు, ముస్లిములు తదీతరులు పాల్గొన్నారు.

# టూరిజం పేరుతో సముద్రాన్ని కొల్లగొట్టే వారికి అనుకూలంగా ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గం

రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 17:
టూరిజం అభివృద్ధి పేరుతో సముద్రాన్ని కొల్లగొట్టే వారి పక్షాన ప్రభుత్వం నిలబడటం దుర్మార్గమైన చర్య అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కే. లోకనాథం విమర్శించారు. మంగళవారం సిపిఎం పార్టీ కార్యకర్తలతో కలిసి ఈపురుపాలెం స్ట్రైట్ కట్ సీ మౌత్ ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజసిద్ధమైన సముద్రాన్ని వ్యాపార కేంద్రాలుగా మార్చడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఎవరైతే మత్స్యకారుల ప్రయోజనాలను కా పడాల్సిన అధికారులే రాజకీయ పార్టీల ప్రయోజనాలకు లోబడి మత్స్యకారులు ప్రయోజనాలను కాల రాస్తున్నారని అన్నారు. ఈపురుపాలెం స్ట్రైట్ కట్ సముద్రం ముఖద్వారం వద్ద జరిగిన విధ్వంసంపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సముద్ర తీరంలో కూడా పట్టాలి ఇవ్వడం ఆశ్చర్యాన్ని కల్పిస్తుందని అన్నారు. సముద్ర అలల తాకేవద్ద ఇచ్చిన డీకే పట్టాన్ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల ప్రయోజనాలు కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు హార్బర్ నిర్మించాలని కోరారు. మత్స్యకారుల వృత్తి పరిరక్షణ కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం, సహజ సిద్ధ ఎల్లా కారంలో ఉన్న సీ మౌత్ ని పునరుద్ధరించడం కోసం మత్స్యకారులు చేసే పోరాటానికి సిపిఎం పార్టీ అండగా నిలబడుతుందని అన్నారు. లోకనాథం వెంట సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంద్రా మాల్యాద్రి, బాపట్ల జిల్లా నాయకులు ఎన్ బాబురావు, టి కృష్ణమోహన్, పి కొండయ్య, ఎం వసంతరావు, వాడరేవు మాజీ సర్పంచ్ ఏర్పెల్లి రమణ ఉన్నారు



# కౌన్సిలర్ బాలకృష్ణకు ఘన సత్కారం

రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 17:
చీరాల మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ తన కౌన్సిలర్ పదవి కాలం సోమవారంతో ముగియనుండగా 17వ వార్డు ప్రజలు బాలకృష్ణని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ చీమకుర్తి బాలకృష్ణ కౌన్సిలర్ గా ఉన్నందున వార్డు ఎంతగానో అభివృద్ధి చెందిందని అన్నారు. అప్పటి శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు సహకారంతో 17వ వార్డును ఎంతగానో అభివృద్ధి చేశారని, 17వ వార్డుకి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, ఎన్ ఆర్ పి ఎం హైస్కూల్ పార్కు అభివృద్ధి చేయడం, హైస్కూల్ ని నాడు నేడు కింద ఎంతగానో అభివృద్ధి చేయడం, హైస్కూల్లో విద్యార్థులు భోజనం చేయడానికి భోజనశాలను, వార్డులో దీర్ఘకాలికంగా ఉన్న విద్యుత్ సమస్యలను ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేపించి ఆ సమస్యను పరిష్కరించడం, ఇలా వార్డులో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చీమకుర్తి బాలకృష్ణ చేశారని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలానే ముఖ్యంగా పాపరాజుతోటలో సెల్ టవర్ నిర్మాణాన్ని నిలుపుదల చేయడం కోసం బాలకృష్ణ ఎంతగానో కృషి చేశారని, ప్రజలకు ఏ సమస్య ఉన్న బాలకృష్ణ స్పందించిన తీరు అభినందనీయమని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఆస్తి పన్ను బకాయిదారులకు బారి ఊరటానిచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



రాయల్ జర్నలిజం ( గిద్దలూరు) మార్చి 17 :ఆస్తిపన్ను చెల్లింపుదారులకు వడ్డీ పై 50% రాయితీమున్సిపల్ కమిషనర్ రమణబాబుగిద్దలూరు పట్టణ వాసులకు మరియు ఆస్తి పన్ను బకాయిదారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ ఊరటనిచ్చిందని మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు తెలిపారు. ఏళ్ల తరబడి పేరుకుపోయిన ఇంటి పన్ను (ప్రాపర్టీ టాక్స్) బకాయిల మీద పడిన వడ్డీలో 50 శాతం రాయితీని కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ అద్భుత అవకాశాన్ని గిద్దలూరు పట్టణ ప్రజలు ఉపయోగించుకొని తమ బకాయిలను వెంటనే చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ రమణబాబు ప్రజలను కోరారు

# పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు

రాయల్ జర్నలిజం ( శావల్యపురం) మార్చి 17 వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం మండలం కొత్తలూరు గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలు వేయించడం ద్వారా పాడి పశువులను రక్షించుకోవచ్చని ఆయన రైతులకు సూచించారు.పాడి రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం ఉచితంగా ఈ వ్యాక్సిన్లను అందజేస్తోందని, రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లోని ప్రతి పశువుకూ టీకా అందేలా పశువైద్య అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నాయకులు, పశువైద్య శాఖాధికారులు,నాయకులు రైతులు పాల్గొన్నారు.



# “ప్రజల వద్దకే పాలనా “



రాయల్ జర్నలిజం ( గిద్దలూరు) మార్చి 17 :ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుములమార్కాపురం జిల్లా, గిద్దలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ “ ఎమ్మెల్యే “ ముత్తుముల అశోక్ రెడ్డి” “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ , పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే కి తెలిపారు అందులో కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు అనారోగ్యశీతో బాధపడుతున్న వారికి జవీ=ఖీ సహాయ నిధి క్రింద కొంత మందికి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి వర్యులు పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని “ప్రజల వద్దకే పాలన” అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో +తీఅవఝుఅషెవ =వఃతీవంయిశ్రీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులతో పాల్గొనీ ఎమ్మెల్యే కి అర్జీలు అందించారు

# చదువుకునే విద్యార్థులకు ట్రస్ట్ ఎల్లప్పుడూ చేయూత



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 17:
చదువుకునే విద్యార్థులకు బట్ట మోహనరావు, పుష్పవల్లి ఛారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ చేయూత అందించేందుకు సిద్ధంగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహన్ రావు తెలిపారు. మండలంలోని దేవాంగపురికి చెందిన బట్ట మోహనరావు, పుష్పవల్లి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరాల ఇంజనీరింగ్ కాలేజీలో సిఎస్సి చివరి సంవత్సరం చదువుతున్న గుత్తి లక్ష్మీప్రియకు కంప్యూటర్ కొనుగోలు నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహనరావు మంగళవారం దేవాంగపురి శివాలయంలో అందజేశారు. అదేవిధంగా అమెరికా వాస్తవ్యులు బట్ట తులసి శ్రీనివాసరావు అందించిన ఆర్థిక సహాయంతో 60 మందికి సబ్బులను అందజేశారు. అనంతరం 60 మంది పేదలకు, వృద్ధులకు అన్నదానఒ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుత్తి పరంజ్యోతి, సీతారామయ్య, రోహిణి కుమార్, కమ్యూనిస్టు నాయకులు పృథ్వి కోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన వేటపాలెం విద్యార్థినులు



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 17:జాతీయ సైన్స్ దినోత్సవం... విజ్ఞాన వారోత్సవాలు-2026లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఎక్టెన్షన్ ట్రైనింగ్ సెంటర్ నందు బాపట్ల జిల్లా స్థాయి సైన్స్ సెమినార్, క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించగా వేటపాలెం మండల విద్యార్థినులు ప్రతిభ చూపారు. వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని జి. నవ్య జ్యోతి ఫ్యాన్సీ డ్రెస్ విభాగంలో ద్వితీయ స్థానం, దేశాయిపేట హైస్కూల్ విద్యార్థిని గాయత్రి సెమినార్ విభాగంలో తృతీయ స్థానం పొందినట్లు ఎంఈఓలు కె. శ్రీనివాసరావు, ఐ. పురుషోత్తం తెలియజేశారు. వీరికి జిల్లా సైన్స్ ఆఫీసర్ మహమ్మద్ సాదిక్ మెమొంటో, సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డిఇఓ డి. శ్రీనివాస్ సింగ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని, డి. విజయలక్ష్మి, గైడ్ టీచర్లు మీరా గురుమని, ఎస్. జె. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన ఒంగోలు వైసీపీ నేతలు



రాయల్ జర్నలిజం (ఒంగోలు), మార్చి 17:

ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధ్యక్షులు వైఎస్. జగన్మోహనరెడ్డిని ఒంగోలు నియోజకవర్గ వైసీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలో వైసీపీ పార్టీ ఒంగోలు నియోజకవర్గం కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ, జిల్లా ఎలక్షన్ రిప్రజెంటీటివ్, బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ అడ్వైజరి కమిటీ మెంబర్ దామరాజు క్రాంతికుమార్ మాజీ సీఎం జగన్‌తో మాట్లాడుతూ తాను ఉమ్మడి ప్రకాశంలోని 12 నియోజకవర్గాలలో పార్టీ స్థాపించిన నాటినుండి ప్రతి పార్టీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని, అలానే క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధి సంబందించిన ఓట్లు చేర్పులు, మార్పులు, ఈవీఎం గోడౌవున్ పరిశీలన, అన్ని రకాల ఎలక్షన్ మీటింగ్ లు, పోలింగ్ బూతుల ఏర్పాటు, పరిశీలన, ఓటింగ్ ఎంత్రాల పరిశీలన, ఎలక్షన్ మీటింగ్ లో సమస్యలు, పరిష్కరాలు, జడ్పీ, మునిసిపల్, పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించిన కార్యక్రమలో పార్టీ తరుపున పాల్గొనటం జరిగిందని వివరించడం జరిగింది. భవిష్యత్ లో దామరాజుకు మంచి జరుగుతుందని జగన్ తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శివపార్వతుల లీలా కళ్యాణం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 17:

ఫాల్గుణ బహుళ చతుర్దశి మాస శివరాత్రి సందర్భంగా వేటపాలెం పంచాయతీలోని నాయునిపల్లిలో ఉన్న శ్రీ గంగాపార్వతీ సమేత భోగలింగేశ్వర స్వామివారి దేవస్థానం నందు మమంగళవారం రాత్రి శివ పార్వతుల లీలా కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. శ్రీ గంగా పార్వతీ సమేత భోగలింగేశ్వర స్వామివారి లీలా కళ్యాణ మహోత్సవాన్ని దోగుపర్తి శ్రీనివాసరావు, యోగ్యలక్ష్మి దంపతులు, వారి కుమారులు దోగుపర్తి ఆదిత్య హర్షవర్ధన్, దోగుపర్తి సత్యన్నారాయణలచే ఆలయ అర్చకులు కారంచేటి చంద్రశేకహరరావు వేదోక్తంగా జరుపగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# "స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైజ్" నిర్మాణం పట్ల చంద్రబాబుకి ధన్యవాదాలు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 17:తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ బాబు యిచ్చిన మాట ప్రకారం భాషా ప్రయుక్త రాష్ట్ర సాధనకు ప్రాణాలు త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం రాజధానిలో ఏర్పాటు చేస్తామన్న వాగ్దానం నిలబెట్టుకుని "స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైజ్" నిర్మాణం పట్ల ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు మంగళవారం ధన్యవాదాలు తెలిపారు. త్యాగానికి మారుపేరు అయిన ఆర్యవైశ్య కుల దేవత వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మ త్యాగం, రాష్ట్ర సాధనకు శ్రీరాములు త్యాగానికి ప్రతి రూపంగా 'స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైజ్" అని పేరు పెట్టటం చాలా ఆనందంగా ఉండటమే కాకుండా, రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేసిన సందర్భంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సెక్రటరీ ప్రత్తి వెంకట సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ మామిడిపాక హరిప్రసాదరావు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబుకి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ దూండి రాకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ లలితా త్రిపుర సుందరి పీఠం ఆధ్వర్యంలో గంటల పంచాంగం ఆవిష్కరణ




రాయల్ జర్నలిజం బాపట్ల,మార్చి 17: బాపట్ల పట్టణంలో శ్రీ లలితా త్రిపుర సుందరి పీఠం నిర్వాహకులు నెమలి కంటి హనుమంతరావు ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం గంటల పంచాంగమును ఆవిష్కరించిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి,మాజీ శాసన మండలి సభ్యులు మరియు శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం గౌరవ సలహాదారులు అన్నం సతీష్ ప్రభాకర్ చేతుల మీదుగా పీఠం యొక్క శ్రీ పరాభవ నామ సంవత్సర గంటల పంచాంగం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమాల్లో జనసేన నాయకులు,పీఠం నిర్వాహకులు నెమలికంటి హను మంతరావు, రొంపిచర్ల కేశవాచార్యులు, రొంపిచర్ల గోపాలాచార్యులు, శ్రీనివాసుల విఖనస మూర్తి, కాకర్లపూడి భాస్కర రాజు,ఉప్పాల హరికృష్ణ గౌడ్, బండి వెంకట రాంబాబు, వక్కలగడ్డ వెంకట శ్రీని వాసరావు, జిడుగు సోమయ్య,కొక్కిరాల సతీష్,జల్లూరి శ్రీనివాసరావు,మోదడుగు సూరిబాబు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వం రంజాన్ కానుక.. రూ.45 కోట్లు విడుదల.. ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజన్‌లకు రూ.5వేలు



అమరావతి :ఏపీలో రంజాన్ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. హామీ ఇచ్చిన కొన్ని గంటల్లోనే నిలబెట్టుకున్నారు. రాష్ట్రంలో ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనాలను విడుదల చేశారు. రూ.45 కోట్లను ప్రభుత్వం ఇవాళ విడుదల చేసింది. మొత్తం 10వేలమందికి ఈ డబ్బులు అకౌంట్‌లలో జమ చేయనున్నారు. రంజాన్ సందర్భంగా గౌరర వేతనాన్ని విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రంజాన్ సందర్భంగా ఇమామ్, మౌజన్లకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. సోమవారం ప్రభుత్వం తరపున విజయవాడలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రోజు ఇమామ్, మౌజన్‌ల బకాయిలు విడుదల చేస్తామని ప్రకటన చేయగా.. ఇవాళ నిధులు విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనం నిమిత్తం రూ.45 కోట్లు విడుదల చేశారు. గత ఆరు నెలల బకాయిలను రంజాన్ సందర్భంగా ఒకేసారి క్లియర్ చేశారు. సోమవారం ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు హామీ మేరకు కొన్ని గంటల్లోనే నిధుల విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 10,000 మంది ఇమామ్‌లు, మౌజన్‌ల ఖాతాల్లోకి నేరుగా నగదు జమ చేస్తారు.ఏపీ ప్రభుత్వం నెలకు ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్‌లకు రూ.5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని మసీదుల్లో సేవలందిస్తున్న ఇమామ్‌లు, మౌజన్లకు ప్రభుత్వం గౌరవ వేతనం చెల్లిస్తోంది. రాష్ట్రం 5000 వేల మసీదుల్లో సేవలందిస్తున్న ఇమామ్‌లు, మౌజన్లకు 2025 అక్టోబరు నుంచి 2026 మార్చి వరకు ఆరు నెలలకు సంబంధించిన వేతనాలను రూ.45 కోట్లను ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది.ఏపీ ప్రభుత్వం ముస్లింలకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. అమరావతిలో కొత్తగా హజ్ హౌస్ నిర్మాణం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 21 నెలలో ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. కడపలో అసంపూర్తిగా ఉన్న హజ్ హౌస్‌ను త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం కింద ఇప్పటి వరకు రూ.180 కోట్లు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ఇమామ్‌లను ప్రభుత్వ ఖాజీలుగా నియమిస్తున్నామని.. అలాగే వివాహ లైసెన్స్ గడువు 3 ఏళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచామన్నారు. 1,500 వక్ఫ్ ఆస్తులను సర్వే చేసి కాపాడుతున్నామన్నారు. రాష్ట్రంలో ముస్లింలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధిలోకి తేవటమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు.

# ఏప్రిల్ 1 నుంచి ఇన్‌కంటాక్స్ కొత్త రూల్స్.. టాక్స్‌పేయర్లు తెలుసుకోవాల్సిన కీలక మార్పులివే..




న్యూఢిల్లీ : 2025-26 ఆర్థిక సంవత్సరం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. ఏప్రిల్ 1 నుంచి కొత్త ఐటీ చట్టం అమల్లోకి రానున్న సంగతి తెలిసిందే. దీంతో కొత్త ఆదాయపు పన్ను నిబంధనలు రాబోతున్నాయి. టాక్స్ పేయర్లు ఇక్కడ ఏమేం మారబోతున్నాయో.. తమపై ప్రభావం ఏంటో తెలుసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే డ్రాఫ్ట్ రూల్స్ విడుదలయ్యాయి. కీలక మార్పుల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.దశాబ్దాల నుంచి కొనసాగుతూ వస్తున్న 1961 నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం.. కొత్త పన్ను చట్టం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల బడ్జెట్ సమయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దీనిపై కీలక ప్రకటన చేశారు. 2026 ఏప్రిల్ 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే కొత్త పన్ను చట్టానికి సంబంధించి ముసాయిదా నిబంధనల్ని ప్రకటించారు. ఈ క్రమంలోనే పన్ను చెల్లింపుదారులు ఈ మారుతున్న నిబంధనల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక్కడ మారుతున్న టాక్స్ రూల్స్.. వేతన జీవులతో పాటు మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులపైనా ప్రభావం చూపున్నాయి. ఇక్కడ కంపెనీలు ఇచ్చే సౌకర్యాలు సహా హౌస్ రెంట్, గిఫ్ట్స్, లోన్లపై పన్ను రూల్స్ మారుతున్నాయి. టాక్స్ పేయర్లు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన అంశాలివే.కొత్త ఆదాయపు పన్ను నిబంధనలు ఈ ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి రానున్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వస్తుంది.. అంటే 2027-28 అసెస్మెంట్ సంవత్సరంలో పన్నులు లెక్కించే సమయంలో ఈ నిబంధనల్ని పరిగణనలోకి తీసుకుంటారన్నమాట.కంపెనీలు తమ ఉద్యోగుల కోసం పీఎఫ్ లేదా ఎన్‌పీఎస్ లేదా ఇతర రిటైర్మెంట్ ఫండ్లలో ఏడాదికి రూ. 7.5 లక్షలకు మించి జమ చేస్తే.. ఆ అదనపు మొత్తంపై టాక్స్ వర్తిస్తుంది. ఇక్కడ అదనపు మొత్తంపై మాత్రమే కాకుండా.. దాని మీద వచ్చే వడ్డీ, ఇతర లాభాలపైనా పన్ను చెల్లించాలి.

ప్రైవేట్ కంపెనీలు కొన్ని తమ ఉద్యోగులకు వసతి సౌకర్యం కల్పిస్తుంటాయి. దీనిపైనా పన్ను పడుతుంది. ఇది 40 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాల్లో అయితే జీతంలో 10 శాతం, 15- 40 లక్షల మధ్య జనాభా ఉన్న సిటీల్లో 7.5 శాతం, ఇతర ప్రాంతాల్లో 5 శాతం వరకు వాల్యూను ప్రయోజనంగా భావించి పన్ను లెక్కిస్తారు.ఇక కంపెనీనే సొంతంగా ఇల్లు లేదా అపార్ట్‌మెంట్ వంటివి అద్దెకు తీసుకుని ఉద్యోగికి వసతి కల్పిస్తే.. ఆ అద్దె మొత్తం లేదా ఉద్యోగి జీతంలో 10 శాతం.. దీంట్లో ఏది తక్కువైతే దానిని పన్ను పరిధిలోకి చేరుస్తారు. ఇది మెట్రో నగరాల్లో పని చేసే వారికి వర్తిస్తుందని గుర్తుంచుకోవాలి.మరోవైపు కంపెనీ కార్లను వ్యక్తిగత అవసరాల కోసం వాడుకునే ఉద్యోగులకు.. నెలకు నిర్ణీత మొత్తంలో పన్ను పడుతుంది. 1.6 లీటర్ల సామర్థ్యం ఉన్న కార్లకు అయితే నెలకు రూ. 5 వేలు, ఇంకా పెద్ద కార్లకు రూ. 7 వేల చొప్పున పడుతుంది. ఇంకా డ్రైవర్‌ను కంపెనీనే ఇస్తే నెలకు అదనంగా పన్ను భారం రూ. 3 వేలు పడుతుంది.

గిఫ్ట్స్‌పై పన్ను పరిమితులు..

కంపెనీలు ఇచ్చే గిఫ్ట్ వోచర్స్ లేదా ఇతర బహుమతులపై పన్ను మినహాయింపు పరిమితి పెరిగింది. ఏడాదికి రూ. 15 వేల లోపు విలువైన బహుమతులపై పన్ను ఉండదు. ఈ పరిమితి దాటితే టాక్స్ పరిధిలోకి వస్తుంది.

ఉద్యోగులకు.. కంపెనీ ఇచ్చే ఉచిత భోజనం లేదా డ్రింక్స్ వంటి సౌకర్యాలపై ప్రతి మీల్‌కు రూ. 200 వరకు మినహాయింపు ఉంటుంది. కంపెనీ పని వేళల్లో ఆఫీస్ క్యాంటీన్ లేదా మీల్ వోచర్స్ ద్వారా నిర్ణీత పరిమితిలో ఈ ప్రయోజనం వాడుకుంటే పన్ను వర్తించదు.

కంపెనీలు తమ ఉద్యోగులకు ఇచ్చే వడ్డీ రహిత లోన్స్ లేదా తక్కువ వడ్డీ లోన్లపైనా పన్ను ఉంటుంది. ఎస్బీఐ లోన్ రేట్లను బట్టి ఈ వడ్డీ ప్రయోజనాన్ని లెక్కిస్తారు. లోన్ మొత్తం రూ. 2 లక్షల లోపు ఉంటే.. ఇంకా కొన్ని ప్రత్యేక అనారోగ్య చికిత్సల కోసం తీసుకున్న లోన్లపై పన్ను భారం ఉండదు.


ఇదే సమయంలో కొన్ని రకాల పెట్టుబడుల ద్వారా వచ్చే ఆదాయంపై పన్ను ఉండదు. ఇలాంటి పెట్టుబడుల ఖర్చుల్ని లెక్కించేందుకు మాత్రం కొత్త ఫార్ములా తెచ్చారు. సగటు పెట్టుబడి విలువలో ఒక శాతం మొత్తాన్ని ఖర్చుగా లెక్కిస్తారు.

విదేశాలకు చెందిన డిజిటల్ కంపెనీలు.. భారత్‌లో వ్యాపారం చేస్తే ఇక్కడ పన్ను పరిధిలోకి వస్తాయి. ఇక్కడ కొన్ని పరిమితులు ఉన్నాయి. రూ. 2 కోట్లకుపైగా ఆదాయం ఉన్నా లేదా 3 లక్షలకు మించి యూజర్లు ఉన్నా.. మన దేశంలో పన్ను చెల్లించాల్సి వస్తుంది.

రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఏపీలో పేదలకు తీపికబురు.. ఇకపై ఇంటికి రూ.2.39 లక్షలు ఇస్తారు

అమరావతి :ఏపీలో ఐదేళ్లలో అర్హులందరికి ఇళ్లు కట్టిస్తామని హామీ దిశగా మరో ముందడుగు పడింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ (పీఎంఏవై-రూరల్) పథకం కింద పేదలకు మంజూరు చేసే ఇళ్ల యూనిట్ ధరను రూ.2.39 లక్షలకు ఫిక్స్ చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేశారు. ఇందులో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్రం తీపికబురు చెప్పింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం కింద అందించే పేదల ఇళ్ల ధరను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షలు ఇస్తారు. వీటిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.1.20 లక్షలు ఇస్తాయి. కేంద్ర వాటా రాయితీ కింద రూ.72 వేలు, 60 శాతం.. రాష్ట్ర ప్రభుత్వ వాటా రాయితీ రూ.48 వేలు 40 శాతం చొప్పున ఇస్తారు. రూ.27 వేలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఇస్తారు. మరో రూ.12 వేలు మరుగుదొడ్డి నిర్మాణానికి ఇవ్వనున్నారు. డ్వాక్రా రుణం కింద మరో రూ.80 వేలు పావలా వడ్డీతో బ్యాంకుల ద్వారా మంజూరు చేస్తారు. అయితే ప్రభుత్వమే ఈ వడ్డీని భరించనుంది.ఇకపై పేదల ఇళ్లకు మొత్తం రూ.2.39 లక్షలు ఇవ్వనున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ విషయంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పక్కా ఇళ్లు లేని పేద కుటుంబాలకు గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించనున్నారు. దీంతో అర్హులైన



లబ్ధిదారులు తమ సొంత పక్కా ఇల్లు నిర్మించుకునే అవకాశం పొందనున్నారు.

ఏపీ ప్రభుత్వం మరికొన్ని అప్డేట్స్ : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా గ్రామీణ మండలాల్లో 12 కొత్త ప్రైవేటు కళాశాలల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసేందుకు అనుమతించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి కళాశాలల ఏర్పాటుకు ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి రంజిత్ బాషా ప్రకటన విడుదల చేయనున్నారు. అంతేకాదు రాష్ట్ర ఈఎస్ఐ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా కార్మిక శాఖ కమిషనర్ గంధం చంద్రుడిని నియమించారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం గంధం చంద్రుడు నియామకానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది.

## ఏపీ ప్రజలకు అద్భుత అవకాశం.. ఆస్తిపన్ను కడితే వడ్డీలో 50శాతం డిస్కౌంట్




అమరావతి :ఏపీ ప్రభుత్వం ప్రజలకు బిగ్ రిలీఫ్ ఇచ్చింది. ఇంటి పన్ను చెల్లింపై భారీగా రాయితీని ప్రకటించింది. ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీలో 50 శాతం రాయితీ ఇస్తోంది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వం ప్రతి ఏటా 50శాతం రాయితీని ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా ఆ అవకాశాన్ని కల్పించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు బంపరాఫర్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీలో 50 శాతం రాయితీ ఇస్తోంది. ఈ నెలాఖరులోగా ఆస్తిపన్ను బకాయిలను కనుక చెల్లిస్తే.. ఆ బకాయిలపై విధించే వడ్డీలో ఏకంగా 50 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు ఈ బకాయిలను వడ్డీతో వసూలు చేసేవి. అయితే ఆర్థిక సంవత్సరం ముగియనుండటంతో ప్రతి ఏటా ఇచ్చినట్లుగానే ఈసారి కూడా వడ్డీలో 50శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు.. ఈ మేరకు వడ్డీ తగ్గింపు ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఆస్తి పన్నులు పేరుకుపోయాయి.. ఆ బకాయిలను వసూలు చేసేందుకు వడ్డీని మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జీవో నంబర్ 58ను 16-03-2026 తేదీన విడుదల చేసింది. ఈ పథకం ద్వారా వేలాది మంది పన్ను చెల్లింపుదారులకు ఊరట లభించనుంది. గతేడాది మార్చిలో కూడా ఏపీ ప్రభుత్వం ఆస్తిపన్నుపై వడ్డీలో 50 శాతం రాయితీ ప్రకటించింది. ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. దీంతో ఈ ఏడాది కూడా 50శాతం రాయితీ ప్రకటించారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 86 మున్సిపల్, కార్పొరేషన్లలో పాలకవర్గాల పదవీకాలం నేటితో ముగుస్తోంది. బుధవారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన పూర్తిస్థాయిలో ప్రారంభమవుతుంది. గత ప్రభుత్వ హయాంలో 2021 మార్చిలో ఎన్నికలు నిర్వహించారు.. అప్పటి ఎన్నికల్లో గెలిచిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో పాలకవర్గాలు కొలువుదీరాయి. వీరి పదవీకాలంలో నేటితో ముగుస్తోంది.. ప్రభుత్వం ఈ మేరకు వారం క్రితమే ప్రత్యేక అధికారులను నియమించిన సంగతి తెలిసిందే. ఇవాళ, బుధవారాల్లో అధికారులు బాధ్యతలు చేపట్టనున్నారు. కార్పొరేషన్‌లలో ప్రత్యేక అధికారులుగా కలెక్టర్లు, మున్సిపాలిటీల్లో జాయింట్ కలెక్టర్లు, ఆర్డీవోలను ప్రత్యేక అధికారుల్ని నియమించింది. ఏలూరు కార్పొరేషన్ పాలకవర్గం పదవీ కాలం మాత్రం ఈ ఏడాది జులై 29తో ముగుస్తుంది. మరికొన్ని మున్సిపాలిటీలు,నగర పంచాయతీల్లో పాలకవర్గాల పదవీ కాలం ఈ ఏడాది నవంబరు 21తో ముగియనుంది.

## తిరుమల శ్రీవారి దర్శన టికెట్లు, గదులు.. జూన్ షెడ్యూల్ వచ్చేసింది, బుక్ చేస్కోండి

అమరావతి :తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని భావిస్తున్న భక్తులకు టీటీడీ తీపికబురు చెప్పింది. జూన్ నెలకు సంబంధించి టీటీడీ దర్శనాలు, గదులు ఆన్‌లైన్ కోటా షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 18 నుంచి కోటాను విడుదల చేశారు. భక్తులు జూన్ నెలకు సంబంధించిన ఆర్జిత సేవలు, దర్శనాలు, గదుల్ని బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తారు. భక్తులు టీటీడీ వెబ్‌సైట్ ద్వారా ఈ టికెట్లు బుక్ చేసుకోవచ్చు.తిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్యమైన గమనిక.. ప్రతి నెలా టీటీడీ ఆర్జితసేవలు, దర్శనాలు, గదులకు సంబంధించి ఆన్‌లైన్ కోటాను విడుదల చేస్తోంది. టీటీడీ 2026 జూన్ నెలకు సంబంధించిన ఆర్జితసేవలు, వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఇలా ఉన్నాయి. మార్చి 18న ఉదయం 10 గంటలకు తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. మార్చి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని టీటీడీ తెలిపింది. ఈ టికెట్లు పొందిన వారు మార్చి 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.మరోవైపు ఈ నెల 21న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, జ్యేష్ఠాభిషేకం టికెట్లను టీటీడీ ఆన్‌లైన్ లో విడుదల చేయనుంది. ఈ నెల 21న మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ నెల 23న ఉదయం 10 గంటలకు అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనుంది. ఈ నెల 23న ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను విడుదల చేయనుంది టీటీడీ.ఈ నెల 23న మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ నెల 24న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ నెల 24న మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి .. శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లను https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవాలని టీటీడీ కోరింది.తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. సోమవారం ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాల, సహస్రనామార్చన చేశారు. సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు వేద ప్రబంధ శాత్తుమొర నిర్వహించారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు సేనాధిపతి ఉత్సవం, మేదినీపూజ, మృత్సంగ్రహణం, శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి,ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఆలయ ప్రధాన అర్చకులు ఏపీ ఆనందకుమార్ దీక్షితులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఇవాళ ఉదయం 8 నుండి 9 గంటల మధ్య మేష లగ్నంలో ధ్వజారోహణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ఉదయం 6.30 నుండి 8 గంటల వరకు శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు, ధ్వజపటము, చక్రతాళ్వారులకు తిరువీధి ఉత్సవం జరుగనుంది. అనంతరం శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామి వారి సమక్షంలో ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## ఏపీకి వాతావరణశాఖ హెచ్చరిక.. ఈ జిల్లాల్లో వర్షాలు, పిడుగులు పడతాయి జాగ్రత్త

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే నాలుగు రోజుల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అంచనా వేస్తున్నారు. అయితే పిడుగులతో పాటు గంటకు గరిష్ఠంగా 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ఇవాళ ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో వర్షాలు పడతాయంటున్నారుజ. కోస్తాలోని కాకినాడ, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు.ఆంధ్రప్రదేశ్‌లో విభిన్న వాతావరణం కనిపిస్తోంది.. కొన్ని జిల్లాల్లో వానలు, మరికొన్ని జిల్లాల్లో ఎండల తీవ్రత కనిపిస్తోంది. నేడు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణవాఖ, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేస్తోంది. ఇవాళ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వానలు పడతాయంటోంది. ఈ జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. విశాఖపట్నం, అనకాపల్లి, పోలవరం, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, తిరుపతి, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఏపీ ప్రజలు పిడుగుపాటుపట్ల అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు. అయితే ఈ వర్షాలు నాలుగు రోజుల వరకు ఉంటాయంటున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేటలో వర్షం కురిసింది. సోమవారం ఈదురుగాలులు, వడగళ్లతో భారీ వాన పడింది. విచిత్రంగా మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండ తీవ్రత ఉంటే.. ఆ తర్వాత వాతావరణం మారిపోయింది. ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. అలాగే శ్రీకాకుళం జిల్లాలోనూ కొన్నిచోట్ల తేలికపాటి జల్లులు పడ్డాయి. ఇదిలా ఉంటే రాయలసీమ జిల్లాల్లో సోమవారం ఎండల తీవ్రత కనిపించింది. రాష్ట్రంలోనే అత్యధికంగా అనంతపురంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 38.6 డిగ్రీలు



నమోదైంది. అయితే కోస్తా జిల్లాల్లో మాత్రం ఉష్ణోగ్రతలు కొంత తగ్గాయి. అయితే రాబోయే ఐదు రోజులు కోస్తా జిల్లాల్లో ఎండ తీవ్రత కొంత తగ్గుతుందని చెబుతున్నారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గుతాయని అంచనాలు ఉన్నాయి.ఈసారి మార్చి నెల నుంచి ఎండల తీవ్రత పెరిగింది. మొదటి వారంలోనే ఉష్ణోగ్రతలు ఏకంగా 38 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. ఎండల దెబ్బకు జనాలు అల్లాడిపోతున్నారు.. ఈ క్రమంలో వర్షాలు కురుస్తాయన్న అంచనాలతో వాతావరణం కాస్త చల్లబడనుంది. అయితే వేడిగాలుల తీవ్రత పెరుగుతుందనే భయం జనాల్ని వెంటాడుతోంది.

## ఏపీ ప్రజలకు పండగే.. ఒకటిన్నర రోజుల్లోనే ఇంటికి గ్యాస్ సిలిండర్.. సీఎం కీలక ఆదేశాలు




అమరావతి :ఏపీ సీఎం చంద్రబాబు ఎల్పీజీ నిల్వలు, బుకింగ్, సరఫరాపై సమీక్ష నిర్వహించారు. వివిధ గ్యాస్ సరఫరా కంపెనీల ప్రతినిధులు కూడా ఈ రివ్యూకి హాజరయ్యారు. సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా చూడాలని సీఎం అధికారుల్ని సూచించారు. ప్రధానంగా గ్యాస్సిలిండర్లు డెలివరీ సమయంలో దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. అలాగే సిలిండర్ డెలివరీ సమయాన్ని సాధారణ పరిస్థితికి తీసుకురావాలన్నారు. ఎల్పీజీ సరఫరా, నిల్వలు, బుకింగ్‌ను ప్రతిరోజూ పర్యవేక్షించాలి అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో గృహ వినియోగానికి వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారుల్ని ఆదేశించారు. ప్రజలు గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్నాక ఒకటిన్నర రోజుల్లో ఇంటి దగ్గరకే సిలిండర్ డెలివరీ చేయాలన్నారు. అలా చేస్తే ప్రజల్లో గ్యాస్ గురించి ఎలాంటి ఆందోళన ఉండదన్నారు. చంద్రబాబు ఆర్టీజీఎస్ నుంచి రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, బుకింగ్, సరఫరా వంటి అంశాలపై గ్యాస్ సరఫరా కంపెనీల ప్రతినిధులతో సమీక్ష చేశారు. రాష్ట్రంలో మొత్తం 17,209 టన్నుల వంటగ్యాస్ నిల్వలు ఉన్నాయి. 1,154 ఏజెన్సీల ద్వారా ఓటీపీతోనే గృహావసర గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నారు. అంతేకాదు కిరోసిన్ సరఫరా చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు.'ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాలయాలకు నిరంతర సరఫరా ఉండాలి. గ్యాస్ డెలివరీలో సిలిండర్లు పక్కదారి పట్టకుండా సాంకేతికత ఉపయోగించండి. గ్యాస్ సిలిండర్లను బ్లాక్‌మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లకు గ్యాస్ సరఫరాలో ఇబ్బంది రానీయొద్దు. హోటళ్లలో ఎల్‌పీజీ వినియోగం తగ్గించేలా అసోసియేషన్లతో ప్రభుత్వం సంప్రదింపులు నిర్వహించాలి. అంతేకాదు పైప్‌లైన్లతో గ్యాస్‌పై దృష్టి పెట్టండి. ఇలాంటి సంక్షోభ సమయంలోనే ప్రత్యామ్నాయాల గురించి ఆలోచించాలి. వ్యవస్థల్ని పటిష్ఠం చేయాలి. అలాగే యుద్ధం విరమించాక కూడా కొన్ని రోజుల పాటు ఇబ్బందులు ఉండొచ్చు. ముందుగానే వాటిని అంచనా వేసుకుని ప్రత్యామ్నాయ చర్యలు పరిశీలించాలి. ఇంటింటికి పైప్‌లైన్ ద్వారా గ్యాస్ ఇవ్వడంపై ఫోకస్ పెట్టండి. పైప్‌లైన్, ఇండక్షన్ స్టవ్స్ అందుబాటులోకి తెచ్చే అంశాలను పరిశీలించండి. ఏపీ, తెలంగాణ, కర్ణాటకకు ఎల్పీజీలు మరిన్ని కేటాయింపులు ఉంటాయి' అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు.రాష్ట్రంలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు దుర్వినియోగం కాకుండా చూస్తున్నామని అధికారులు చంద్రబాబుకు వివరించారు. అలాగే గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయంలో ఓటీపీల విషయంలో ఏమైనా ఇబ్బందులుంటే దగ్గరలోని స్వర్ణ గ్రామం/స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా సమన్వయం చేసుకుంటారన్నారు. ఆ తర్వాత ఆర్టీజీఎస్ నుంచి సాంకేతిక సహాయాన్ని ఆయా గ్యాస్ సరఫరా సంస్థలకు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు అధికారులు.:

## విశాఖ, చెన్నై వైపు వెళ్లేవారికి ఊరట.. విజయవాడ బైపాస్ గొల్లపూడి వైపు నుంచి లారీలకూ అనుమతి

అమరావతి :విజయవాడ బైపాస్ పనులు ముగింపు దశకు వచ్చాయి. ఈ మేరకు ఉగాది నుంచి గొల్లపూడి వైపు నుంచి లారీలకూ అనుమతి ఇవ్వాలని భావిస్తున్నారు. కాజ వరకు వెళ్లి కోల్‌కతా - చెన్నై హైవేలో కలిసేలా ప్లాన్ చేశారు. గుంటూరు - విజయవాడ మధ్య ప్రయాణానికి యూటర్న్ కూడా ఉండేలా చూస్తున్నారు. అంతేకాదు విజయవాడ బైపాస్‌లో విద్యుత్ కూడా ఏర్పాటు చేస్తున్నారు అధికారులు.విజయవాడ బైపాస్‌కు సంబంధించి గొల్లపూడి వైపు నుంచి వచ్చే బస్సులు, లారీలకు ఉగాది నుంచి కాజ వరకు (కోల్‌కతా- చెన్నై హైవేలోకి చేరుకొని వెళ్లేలా) అనుమతి ఇవ్వాలని భావిస్తోంది ఎన్‌హెచ్ఏఐ. ఈ మేరకు అధికారులు ఆ దిశగా పనులు చేస్తున్నారు. రెండు రోజుల్లో కాజ దగ్గర కోల్‌కతా- చెన్నై హైవేలో బైపాస్‌ను కలిపే పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఆ పనులు పూర్తయితే ఉగాది (గురువారం) నుంచి వాహనాలు అనుమతించాలని ప్లాన్ చేస్తున్నారు. ఒకవేళ ఉగాదికి పనులు పూర్తికాకపోతే ఆ తర్వాత కానీ, శ్రీరామ నవమి నుంచి కానీ భారీ వాహనాలను అనుమతించనున్నారు.సంక్రాంతి నుంచే గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలను విజయవాడ బైపాస్‌లో గొల్లపూడి వైపు అనుమతిస్తున్న సంగతి తెలిసిందే. అంతేకాదు గొల్లపూడి వైపు నుంచి వచ్చే వాహనాల్లో కార్లు, బైకుల్ని హాయ్‌ల్యాండ్ రోడ్డు వరకు మాత్రమే అనుమతిస్తున్నారు. కాజ దగ్గర మెయిన్ హైవేలో ఇప్పుడు అన్నింటినీ కలిసేలా అనుమతించేందుకు ప్లాన్ చేస్తున్నారు. కోల్‌కతా- చెన్నై హైవేలో విజయవాడ బైపాస్‌ను పూర్తిగా కలిపిన తర్వాత గుంటూరు వైపు నుంచి విజయవాడ వైపు వచ్చే వాహనాలు, నేరుగా మెయిన్ హైవేలో వెళ్లేందుకు అవకాశం ఉండదు. గుంటూరు వైపునుంచి విజయవాడ వచ్చే వాహనాలు కాజ టోల్‌ప్లాజా తర్వాత మురుగన్ హోటల్ దగ్గర విజయవాడ బైపాస్ పక్కనున్న సర్వీస్ రోడ్డులోకి వెళ్లాలి.అనంతరం ఆ రోడ్డులో 200 మీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. బైపాస్ బ్రిడ్జి కింద హాయ్‌ల్యాండ్ దగ్గర వాహనాలు యూటర్న్ తీసుకొని మళ్లీ బైపాస్‌కు అటువైపు ఉన్న సర్వీస్ రోడ్డులో 200 మీటర్లు వెళ్లి.. మెయిన్ హైవేలోకి



చేరుకొని విజయవాడ వైపు వెళ్లాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే.. విజయవాడ బైపాస్ ప్యాకేజీ-4లో గొల్లపూడి నుంచి కాజ వరకు విద్యుత్తు ఏర్పాటు చేస్తున్నారు.. లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు.. ఉగాది నాటికి ఈ పనులు పూర్తి చేయనున్నారు. ఏటీఎమ్ఎస్ నిర్వహణ, రైల్వే బ్రిడ్జిలకు ఇన్‌స్పెక్షన్ ఛాంబర్లు, ప్రమాదాల నివారణకు ఆధునిక సూచిక బోర్డులు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులు మార్చి నెలాఖరునాటికి పూర్తి చేయాలని భావిస్తున్నారు. ప్రస్తుతం మొత్తం లైటింగ్‌ను సాధారణ విద్యుత్తుపైనే నిర్వహిస్తుండగా.. రాబోయే రోజుల్లో సోలవార్ పవర్ విధానంలోకి మార్చనున్నారు అధికారులు.

# Thanks To War, Gold Silver Prices Down!




The prevailing situation due to the conflict between the United States and Iran has resulted in a global crisis. It has now reached a point when the prices of commodities like gold and silver are fluctu ating.Gold and silver prices saw a slight dip in the market today, bringing some relief to buyers. The fall in prices comes amid fluctuations in the global market triggered by ongoing geopolitical tensions.The price of 24 carat gold has dropped by Rs 490 per 10 grams, bringing the rate down to Rs 1,59,170. Similarly, the price of 22 carat gold has fallen by Rs 450 per 10 grams and is now trading at Rs 1,45,900.Silver prices have also witnessed a marginal decline. In Hyderabad, the price of silver currently stands at Rs 2,79,900 per kilogram.Market analysts say the slight correction in gold and silver prices is largely influenced by developments related to global conflicts and investor sentiment in international markets.When uncertainty rises due to war or geopolitical tensions, investors often shift between assets, causing temporary fluctuations in precious metal prices.Despite the short term drop, experts note that gold and silver remain highly sensitive to global developments and their prices may continue to fluctuate depending on how the international situation evolves.

# India Condemns 'Massacre' In Kabul As Pakistan's Strike on Hospital Kills Over 400 In Afghanistan

In a sharply worded condemnation, India on Tuesday denounced Pakistan's airstrike on a hospital in the Afghan capital, Kabul, terming it a "massacre dressed as a military operation" and a blatant assault on Afghanistan's sovereignty. The attack, which reportedly killed hundreds of civilians, has drawn international outrage and further inflamed tensions between the neighbouring nations.The Ministry of External Affairs (MEA) issued a strong statement holding Islamabad accountable for what it described as a "cowardly and unconscionable act of violence." The strike targeted the Omid Addiction Treatment Hospital, a large 2,000-bed facility, during the holy month of Ramzan, a detail the MEA flagged as making the attack "even more reprehensible.""This is a cowardly and unconscionable act of violence that has claimed the lives of a large number of civilians in a facility that can by no means be justified as a military target. Pakistan is now trying to dress up a massacre as a military operation," the MEA statement read.The Indian government further characterised the strike as a reflection of a "persistent pattern of reckless behaviour" by Pakistan, accusing it of attempting to "externalise internal failures through increasingly desperate acts of violence beyond its borders."New Delhi called upon the international community to hold those responsible accountable and to ensure an immediate end to such targeting of civilians on Afghan soil. "India extends its deepest condolences to the bereaved families, wishes a swift recovery to those injured, and stands in solidarity with the people of Afghanistan in this tragic moment. We also reiterate our unwavering support for the sovereignty and territorial integrity of Afghanistan," the statement added.According to Afghan officials, the death toll from Monday night's strike is staggering. Hamdullah Fitrat, deputy spokesperson for the Taliban administration in Kabul, posted on X that the fatalities have risen to 400, with another 250 individuals wounded. Health Ministry spokesman Sharafat Zaman confirmed that the drug treatment hospital was completely destroyed in the attack.

# Another Shocker: Dubai Airport Shut Down Again!



The Dubai airport is generally one of the busiest airports in the world as it is a crucial and strategic midpoint location for travel between major destinations. But due to the ongoing conflict between Iran and the United States, the repercussions are being felt at Dubai.Flight operations at Dubai International Airport were temporarily suspended, causing major disruption to international travel. Due to the suspension, Air India and Air India Express cancelled all their flights to and from Dubai for the day.Both airlines informed passengers that the cancellations were necessary due to operational issues at the airport.Dubai International Airport is one of the busiest aviation hubs in the world and handles a large number of flights connecting Asia, Europe and the Middle East. The temporary halt affected several airlines and hundreds of passengers travelling through the airport.Air India and Air India Express announced that affected passengers will be given flexible options without any additional charges. Travelers can either rebook their journey for a future travel date or cancel their tickets and receive a full refund.The airlines also advised passengers not to proceed to the airport unless they receive confirmation regarding their new travel plans.Passengers have been asked to check their flight status regularly through airline websites or customer support services for the latest updates. Authorities are expected to resume normal operations once the situation at the airport stabilizes, though no official timeline has been announced yet.

# Meet The Tech Genius Who Found Cancer Cure!



Over the last two or three decades, cancer has been one of the major detrimental factors against humanity as several millions of people die every year due to the same. And now we have some promising developments regarding the cure for this cancer.A tech expert has reportedly developed a potential treatment approach for cancer using advanced technology and artificial intelligence. The development has attracted global attention as it shows how AI and modern biotechnology could help in creating personalized cancer treatments.The innovation is linked to Australian tech entrepreneur Paul Conyngham. The effort reportedly began when his pet dog was diagnosed with an aggressive form of cancer.When conventional treatments showed limited success, he worked with researchers and used artificial intelligence tools to analyze the genetic mutations responsible for the tumor.Using this genetic data, scientists helped design a personalized mRNA based vaccine aimed at targeting the cancer cells. After the treatment was administered, reports suggested that the tumor in the dog significantly reduced, giving hope that such technology could be used in future cancer treatments.However, experts clarify that this is not yet a confirmed cure for cancer. The approach is still experimental and requires extensive research and clinical trials before it can be widely used for humans.Still, the development highlights how AI driven medical research may open new possibilities in the fight against cancer by creating treatments tailored to each patient's genetic profile.

# UAE Arrests 19 Indians, Here's Why!



The United Arab Emirates are known for enforcing some of these stricter regulations when it comes to social matters, and this is again on display has the authorities have reportedly arrested 19 Indian individuals.Authorities in the United Arab Emirates have arrested 35 people for allegedly posting misleading and fabricated content on social media, including 19 Indian nationals. The arrests were made as part of a crackdown on the spread of false information online.According to officials, the accused shared manipulated videos and misleading posts that could potentially create panic and confusion among the public.Some of the content was reportedly created using artificial intelligence tools and was circulated widely across social media platforms.UAE authorities stated that the posts were linked to sensitive regional developments and were capable of spreading misinformation during a tense situation. Officials emphasized that spreading unverified or misleading content online is a serious offence under the country's cybercrime laws.The government has been closely monitoring digital platforms and warned that strict action will be taken against anyone who shares fake news, fabricated videos, or misleading information. Authorities also urged residents to verify information before posting or forwarding it on social media.Those arrested have been referred for further legal proceedings. The incident highlights the strict enforcement of cyber laws in the UAE, where spreading misinformation online can lead to heavy penalties, including fines and imprisonment.


రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# 10 Days Before IPL, SRH Faces A Big Problem!




For the last three seasons, Sunrisers Hyderabad has been one of the most dynamic and entertaining teams in the IPL, and this is due to their captaincy transition that happened with Pat Cummins.The Australian bowling all rounder had been a crucial addition to the Sunrisers team, and under his captaincy, the boys in Orange have been remarkable with the bat. It is this fair brand, Cricket that resulted in Sunrisers Hyde rabad scoring record breaking scores like 287 and 277.But the latest developments are suggesting that Sunrisers Hyderabad might be facing a crisis before the start of the IPL 2026 season due to the unavailability of Pat Cummins. Apparently, Pat is still recovering from his injury and might not be available for the start of IPL 2026. This would essentially mean that Sunrisers Hyderabad will have to find a new captain for the team for the starting games in the season.There are reports that either Ishan Kishan or Abhishek Sharma could be captaining the team in the absence of Cummins. But the final decision is yet to be taken, and we have to patiently wait for the sa me.Whatever might be the reason, Hyderabad had been a completely different beast altogether under the captaincy of Pat Cummins. And it has to be seen how the team would cope in his absence in the starting of this coming season.Meanwhile, Hyderabad is scheduled to play against RCB in the opening game of the season, which is promising to be a superb entertaining match.

# Bad Shock: Telugu Software Engineer Dies In USA?



As we had been extensively reporting over the last few weeks, the number of Telugu people and Indian individual dying of fatalities in the United States is going up very sharply.Now, a tragic incident has been reported involving a Telugu software professional in the United States. According to reports, Tadipatri Rakesh, a 40 year old techie from Telangana, died in Virginia, United States, after suffering a sudden heart attack.Rakesh had been living in Virginia for several years and was working as a software engineer in a private company. He was reportedly leading a settled life with his family in the US. The sudden cardiac arrest claimed his life unexpectedly, leaving family members and the Telugu community in shock.Friends and acquaintances described him as a hardworking professional who had built a stable career in the American IT sector. His sudden death has deeply saddened relatives and members of the Telugu diaspora, who often rally together in such situations to support the bereaved family.This incident comes amid a series of unfortunate events involving Indian tech professionals in the United States in recent years, including deaths due to accidents, health issues, and other tragic circumstances.The repeated loss of young professionals has once again raised concerns among families in India about health stress, long working hours, and the challenges faced by tech workers living abroad.


# Tragedy: Indian 17 Yr Old Missing Boy Found Dead In USA!



Over the last couple of years, several Indian community individuals have been finding themselves in federal incidents. Now it is the return of 17 year old individual to face this situation.A tragic incident involving an Indian-origin teenager in the United States has once again raised concerns over the safety of students abroad.According to reports, 17 year old NRI student Gautam Raja Rajanikanth, who was studying 11th grade in Pittsburgh, went missing over the weekend and was later found dead after a police search operation.The teenager had reportedly been untraceable since Saturday, prompting his parents to file a missing complaint with local authorities. Following an intensive search, police recovered his body on Monday, sending shockwaves through the Indian community. The exact cause of death has not yet been revealed, and officials are continuing their investigation to determine what led to the incident.Authorities have not confirmed whether foul play was involved, leaving several unanswered questions around the circumstances of his disappearance.This incident adds to a growing number of distressing cases involving Indian students in the US in recent months, triggering concern among families planning overseas education for their children.The sudden nature of such cases, often with limited initial information, has intensified calls for better safety mechanisms and quicker response systems for international students.

# 13 Famous UK Schools to Open Campuses in Hyderabad

Many parents in India send their children abroad for better education. They believe that some foreign countries offer strong education systems and more practical learning methods. Because of this, students often travel to countries like the United Kingdom, the United States, and Australia for studies. However, things may soon change as international schools are planning to come to India.Now, several famous schools from the United Kingdom are planning to open their campuses in Hyderabad, Telangana. According to reports, around 13 well-known UK schools have shown interest in setting up their branches in the city. This move is expected to bring world-class education opportunities closer to students in India.A delegation from the UK Department for Business and Trade is scheduled to visit Telangana on March 18. During this visit, representatives from these schools and UK government officials will meet senior Telangana government officers. They will discuss various plans related to opening the new school campuses in Hyderabad.These British institutions are known for providing quality education from kindergarten to intermediate levels. Their teaching methods focus on practical knowledge, global exposure, and skill development. Because of this, many parents consider UK education standards to be among the best in the world.The Telangana government is also encouraging international education institutions to set up



campuses in the state. This initiative is part of the ambitious “Telangana Rising 2047” vision. The goal of this plan is to develop Telangana into a global hub for education, technology, and innovation.Officials are currently discussing possible locations for these new schools in Hyderabad. One major plan is to establish them in the proposed “Future City,” which is a dream project of Telangana Chief Minister Revanth Reddy. The government plans to develop a special education zone in this new city where world-class institutions can operate.If the plan becomes successful, students in Telangana and nearby states will have the opportunity to study in internationally recognized schools without leaving India. It will also attract students from other countries to Hyderabad.


# What If War Continues 1 More Week? How Much Cost?



The ongoing conflict between Iran and the United States has started to create a huge global mess, and the repercussions are being filled in India to the shortage in supply of oil and gas.The ongoing West Asia war is already showing early signs of economic stress, and experts warn that if it continues even for another week, the impact could intensify significantly, especially for countries like India.The biggest concern is crude oil. With nearly 85 to 90 percent of its oil imported, India is highly vulnerable to supply disruptions.Any prolonged conflict, particularly around the Strait of Hormuz, can sharply push prices higher, increasing the country’s import bill and widening the trade deficit.Recent trends already show the pressure building. Oil prices have surged due to supply uncertainty, while the rupee has weakened and inflation risks are rising.Economists warn that even a short extension of the conflict could push fuel prices higher, which would directly affect transportation, food costs, and overall living expenses.If the war continues beyond a week, the ripple effects could deepen. India’s GDP growth may take a hit, inflation could rise above comfort levels, and sectors like manufacturing, aviation, and logistics would face cost pressures. Even a 10 percent rise in oil prices can reduce GDP growth and increase inflation noticeably. Globally, the situation is already tense, with fuel shortages and emergency measures being reported in nearby regions.In simple terms, a longer war means costlier fuel, higher inflation, weaker currency, and slower economic growth, making it a serious concern if the conflict does not ease quickly.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







# అందుకే రాజస్థాన్ రాయల్స్‌ను వదిలేశా: సంజూ శాంసన్



రాజస్థాన్ రాయల్స్ జట్టులో తన సమయం ముగియడంతోనే బయటకు వచ్చానని ఆ జట్టు మాజీ కెప్టెన్ సంజూ శాంసన్ తెలిపాడు. రాజస్థాన్ రాయల్స్ కు ప్రత్యర్థిగా ఆడటం ఇదే తొలిసారని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్ మినీ వేలానికి ముందు సంజూ శాంసన్‌ను రాజస్థాన్ రాయల్స్ నుంచి చెన్నై సూపర్ కింగ్స్ ట్రేడ్ చేసుకున్న సంగతి తెలిసిందే. 2018 నుంచి 2025 వరకు రాజస్థాన్ రాయల్స్‌కు సంజూ ప్రాతినిథ్యం వహించాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున బరిలోకి దిగాడు.తాజాగా ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజస్థాన్ రాయల్స్ జట్టును వీడటానికి గల కారణాన్ని సంజూ శాంసన్ వెల్లడించాడు. 'నేను ఆ జట్టులో నా సమయం ముగిసిందని భావించా. అందుకే రాజస్థాన్ రాయల్స్ నుంచి బయటకు వచ్చా. నేను రాజస్థాన్ రాయల్స్‌కు ప్రత్యర్థిగా ఆడటం ఇదే తొలిసారి. ఇలాంటి పరిస్థితి ఇప్పటి వరకు రాలేదు. అయితే నేను ఒక్కసారి మైదానంలోకి వచ్చాక మ్యాచ్ గురించి తప్ప ఇంకేమి ఆలోచించను.రాజస్థాన్ టీమ్‌లో చాలా మంది ఆటగాళ్లతో కలిసి నేను ఆడాను. మేనేజ్‌మెంట్, సపోర్ట్ స్టాఫ్ అంతా నాకు తెలుసు. వారు నా పట్ల చాలా ప్రేమ, గౌరవభావాలు కలిగి ఉన్నారు. కానీ ప్రతీ ఒక్కరికీ ఒక సమయం అనేది ఉంటుంది. రాజస్థాన్ రాయల్స్‌తో నా సమయం ముగిసింది. నేను ముందుకు సాగాను. ఇది నాకు కొత్త ప్రయాణం. ప్రస్తుతం నేను రాజస్థాన్ రాయల్స్‌పై కూడా చాలా ఆనందంగా ఆడాలనుకుంటున్నా.సీఎస్‌కేకు ట్రేడ్ అయిన విషయం తెలియగానే మహీ భాయ్‌తో ఫోన్‌లో మాట్లాడా. అతనితో కలిసి ఒకే జట్టులో ఆడబోతుండడం చాలా గొప్పగా అనిపిస్తుంది. ధోనీ నుంచి నేర్చుకోవడానికి ఇదో మంచి అవకాశం. సీఎస్‌కే తరఫున ఆడేందుకు ఆసక్తి ఎదురు చూస్తున్నా. నాకు ఎంతో మద్దతుగా నిలిచిన చెన్నై అభిమానులకు ధన్యవాదాలు.వ్యక్తిగత మైలురాళ్ల కంటే జట్టు విజయమే ముఖ్యం. ఈ విషయం టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో పదే పదే చెబుతారు. టీమ్‌లో ప్రతి ఒక్కరూ ఇదే సూత్రాన్ని అనుసరిస్తారు. నేను కూడా మొదటి నుంచి ఇదే నమ్ముతాను. జట్టు విజయం కోసమే కృషి చేయడం ముఖ్యం. కేరళలో వయసు విభాగాల టోర్నీలు ఆడుతున్నప్పటి నుంచి ఇదే ఆలోచనతో నేను బరిలో దిగేవాడిని. జట్టు గెలుపు కోసం శాయశక్తులా ప్రయత్నిస్తాను.'అని సంజూ తెలిపాడు.

# ధోనీ.. టీమిండియా హెడ్ కోచ్ కావాలి: గౌతమ్ గంభీర్



టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తన ప్లేస్‌లోకి రావాలనుకుంటున్నానని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తెలిపాడు. ధోనీ హెడ్ కోచ్ అయితే తాను కూడా 'నవ్వవ-య్యా బాబు'అని సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతానని చెబుతూ నవ్వులు పూయించాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 విజయానంతరం టీమిండియాను కొనియాడుతూ మహేంద్ర సింగ్ ధోనీ సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ పెట్టాడు. ఇందులో గంభీర్ ఎప్పుడూ నవ్వుతూనే ఉండాలని, ఆ నవ్వు చాలా బాగుందని పేర్కొన్నాడు.'అహ్మదాబాద్‌లో సరికొత్త చరిత్ర సృష్టించిన టీమిండియాకు, సపోర్ట్ స్టాఫ్‌కు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత క్రికెట్ అభిమానులందరికీ నా హృదయపూర్వక అభినందనలు. మీరందరూ ఆడుతుంటే చూడటం చాలా ఆనందంగా ఉంది. కోచ్ సాబ్.. మీ ముఖంలోని ఆ చిరునవ్వు చాలా బాగుంది. విజయం సాధించాలనే నీ పట్టుదల, ఆ చిరునవ్వు కిల్లర్ కాంబినేషన్. వెల్ డన్! అబ్బాయిలూ.. ఈ విజయాన్ని ఆస్వాదించండి. బుమ్రా గురించి నేను ఏమీ రాయకపోవడమే మంచిది. అతను ఒక ఛాంపియన్ బౌలర్.'అని ట్రోఫీతో ఉన్న భారత జట్టు ఫొటోను ధోనీ షేర్ చేశాడు.సోషల్ మీడియాకు దూరంగా ఉండే ధోనీ.. భారత విజయాన్ని కొనియాడుతూ పోస్ట్ పెట్టడం.. గంభీర్ నవ్వు బాగుందని చెప్పడంతో తీవ్ర చర్చనీయాంశమైంది. అదే రోజు ధోనీ చమత్కారానికి గంభీర్ తనదైన శైలిలో స్పందించాడు. 'ధోనీ.. నిన్ను మైదానంలో చూసిన సంతోషంలో వచ్చిన చిరునవ్వు అది'అని గంభీర్ బదులిచ్చాడు.తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ పోస్ట్‌లపై స్పందించిన గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ధోనీ ప్రత్యక్షంగా ఫైనల్‌కు వచ్చి మ్యాచ్‌లను వీక్షించడం బాగుందని, తనను నవ్వుతూ ఉండాలని చెప్పడం ఇంకా నచ్చిందని గంభీర్ తెలిపాడు. 'ధోనీని ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా అహ్మదాబాద్‌లో చూడటం బాగుంది. ప్రపంచకప్‌ను ప్రత్యక్షంగా వీక్షించడం నచ్చింది. నన్ను నవ్వమన్నందుకు అభినందించాలి.ఏదొక రోజు అతను కూడా నేనుండే స్థానానికి రావాలని కోరుకుంటున్నా. అప్పుడు నేను కూడా నవ్వవయ్యా బాబు అని పోస్ట్‌లు పెడుతా. అయితే డగౌట్ నుంచి అతను తప్పకుండా నవ్వుతాడని భావిస్తున్నా.'అని గంభీర్ వెల్లడించాడు.

# అబ్బవరం డెబ్యూ సిరీస్.. ఇదేదో గట్టి ప్లానే..



టాలీవుడ్ లో వరుస విజయాలతో దూసుకెళ్తున్న యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ఇప్పుడు ఓటీటీలోకి అడుగు పెడుతున్నారు. ఇటీవల ఆయన నటించిన క, కె-ర్యాంప్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు సాధించాయి. ఆ రెండు సినిమాలు భారీగా గ్రాస్ కలెక్షన్లు సాధించి, కిరణ్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్స్‌గా నిలిచాయి. దీంతో తన తదుపరి ప్రాజెక్టుల విషయంలో ఆయన మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు.ఈ నేపథ్యంలో కిరణ్ అబ్బవరం ఒక కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. ఈసారి సినిమా కాదు, వెబ్ సిరీస్ ద్వారా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం ఆయన ఓ రూరల్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ లో నటిస్తున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ తోపాటు రాజకీయ అంశాలతో రూపొందుతున్న ఆ సిరీస్ పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి.ఆ వెబ్ సిరీస్ ను భరత్ కమ్మ దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో ఆయన రూపొందించిన డియర్ కామ్రేడ్ మంచి పేరు తెచ్చుకుంది. ఆ తర్వాత దాదాపు ఏడేళ్ల విరామం తీసుకున్న భరత్ కమ్మ, ఇప్పుడు కిరణ్ అబ్బవరం డెబ్యూ సిరీస్ తో మళ్లీ మెగా ఫోన్ పట్టడం విశేషం. దీంతో ఆ ప్రాజెక్టుపై సినీ వర్గాల్లో మంచి బజ్ నెలకొంది. గువ్వల చెరువు గట్టు అనే ప్రత్యేకమైన టైటిల్ ను ఫిక్స్ చేసినట్టు సమాచారం.టైటిల్ ను చూస్తే కథలో గ్రామీణ వాతావరణం, లోకల్ రాజకీయాలు ప్రధానంగా ఉండబోతున్నాయని అర్థమవుతోంది. ముఖ్యంగా కిరణ్ అబ్బవరం సిరీస్ లో పోషిస్తున్న పాత్ర ఇప్పటివరకు ఆయన చేసిన రోల్స్ కంటే పూర్తిగా భిన్నంగా ఉంటుందని సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే షూటింగ్ ప్రారంభమైన ఆ సిరీస్, భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్నట్టు తెలుస్తోంది.స్టోరీ, ప్రొడక్షన్ వాల్యూస్, క్యాస్టింగ్ అన్నీ కలిసి ఇది అమెజాన్ నుంచి రాబోతున్న బడా ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలుస్తుందని టాక్ వినిపిస్తోంది. అంతేకాకుండా సిరీస్ లో క్యాస్టింగ్ ఎంపిక కూడా ప్రత్యేకంగా ఉండబోతోందని, ఇప్పటికే మంచి ఫేమ్ ఉన్న నటీనటులు ఇందులో భాగమవుతున్నారని సమాచారం. ప్రేక్షకులకు సర్ప్రైజ్ లు ఉండనున్నాయని వినికిడి. దీంతో పెద్ద ప్లాన్స్ వేస్తున్నట్లు తెలుస్తోంది.ఉగాది సందర్భంగా ఆ వెబ్ సిరీస్ కు సంబంధించిన ఫస్ట్ లుక్ తో పాటు టైటిల్ అనౌన్స్ చేయనున్నట్లు సమాచారం. దీంతో అభిమానుల్లో ఇంట్రెస్ట్ ఫుల్ గా పెరుగుతోంది. మొత్తానికి ఇప్పటివరకు సినిమాలతో అలరించిన కిరణ్ అబ్బవరం, ఇప్పుడు ఓటీటీ ప్లాట్ ఫామ్ పై ఎలాంటి మ్యాజిక్ చేస్తారో అనేది చూడాలి. గువ్వల చెరువు గట్టు వెబ్ సిరీస్ ఆయన కెరీర్ లో మరో మైల్ స్టోన్ గా నిలుస్తుందా లేదా అన్నది విడుదల తర్వాతే తెలియనుంది.

# స్పెషల్ సాంగ్స్.. చిత్ర యూనిట్ కి వాటితో పని లేదా?



భారతీయ సినిమాలో బాలీవుడ్ ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటుందని చెబుతుంటారు. కానీ, కమర్షియల్ సినిమాల పేరుతో వస్తున్న కొన్ని పాటలు మాత్రం వివాదాలకు కేంద్రబిందువుగా మారుతున్నాయి. తాజాగా 'ఖణ: ది డెవిల్' సినిమాలోని ఒక స్పెషల్ సాంగ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నోరా ఫతేహి డాన్స్ చేసిన ఈ పాటలోని లిరిక్స్ అత్యంత అసభ్యకరంగా ఉన్నాయంటూ నెటిజన్లు మండిపడుతున్నారు. సినిమా ప్రమోషన్ కోసం మేకర్స్ తీసుకున్న ఈ దారి ఇప్పుడు వారికే ఇబ్బందిగా మారింది. ఆ వివరాలు చూద్దాం..ధ్రువ సర్జా హీరోగా ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'కెడి: ది డెవిల్'. ఈ సినిమాలోని ఒక ప్రత్యేక గీతంలో నోరా ఫతేహి తన డాన్స్‌తో ఆకట్టుకున్నప్పటికీ, రకీబ్ ఆలం అందించిన సాహిత్యం మాత్రం వివాదానికి కేంద్రబిందువుగా మారింది. ముఖ్యంగా ఆ పాటలోని కొన్ని లైన్లు వింటుంటే అవి డబుల్ మీనింగ్ కంటే ఎక్కువగా, పచ్చి బూతులా ఉన్నాయని నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. సోషల్ మీడియాలో ఈ పాట క్లిప్పింగ్స్ వైరల్ అవుతుండటంతో, ఇలాంటి పాటలు సమాజంపై, ముఖ్యంగా పిల్లలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సినిమాను నిర్మిస్తున్న కెవిఎన్ ప్రొడక్షన్స్ ప్రస్తుతం పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. మెగాస్టార్ చిరంజీవి-బాబీ సినిమా, యశ్ 'టాక్సిక్' వంటి భారీ ప్రాజెక్టులు ఈ బ్యానర్ నుంచే రాబోతున్నాయి. అయితే, ఈ సంస్థ నిర్మిస్తున్న 'జన నాయకుడు' విడుదల ఆలస్యం కావడం, వడ్డీల భారం పెరగడం వంటి సమస్యలు ఉన్నాయని ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. ఇలాంటి సమయంలో 'కెడి: ది డెవిల్' సినిమాపై భారీ ఆశలు పెట్టుకోగా, విడుదలైన మొదటి పాటే వివాదంలో చిక్కుకోవడం నిర్మాతలకు మింగుడు పడటం లేదు. ఇక వివాదం వల్ల పబ్లిసిటీ వస్తుందని భావించినా, అది నెగటివ్ టాక్‌గా మారడం గమనార్హం.ఇక సాధారణంగా సినిమాల్లో ఐటెం సాంగ్స్ లేదా స్పెషల్ సాంగ్స్ పెట్టేది మాస్ ప్రేక్షకులను ఆకట్టుకోవడానికే. కానీ ఈ సినిమా విషయంలో ఆ ప్లాన్ పూర్తిగా రివర్స్ అయ్యింది. రకీబ్ ఆలం రాసిన లిరిక్స్ లో ఎక్కువగాడబుల్ మీనింగ్స్ ఉన్నాయని నెటిజన్లు విమర్శిస్తున్నారు. ప్రమోషన్ కోసం గ్లామర్ మరియు వివాదాస్పద సాహిత్యాన్ని నమ్ముకున్న చిత్ర యూనిట్‌కు నెటిజన్ల నుంచి ఊహించని వ్యతిరేకత ఎదురైంది. సినిమాపై ఉన్న క్రేజ్‌ను ఇలాంటి వివాదాలు దెబ్బతీసే అవకాశం ఉంది.కన్నడ యాక్షన్ స్టార్ ధ్రువ సర్జాకు ఈ సినిమా విజయం ఎంతో అవసరం. ఆయన గత చిత్రం 'మార్టిన్' బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలం కావడంతో, ఆ ప్రభావం ఈ సినిమా బిజినెస్‌పై పడే అవకాశం ఉందని బెంగళూరు సినీ వర్గాలు భావిస్తున్నాయి. మూడు సంవత్సరాలుగా శ్రమించి తీసిన ఈ యాక్షన్ డ్రామాను వేసవిలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. కానీ, ఐటెం సాంగ్ వివాదం సినిమాపై ఒక రకమైన నెగటివ్ ముద్ర వేస్తోంది. సంజయ్ దత్ లాంటి దిగ్గజ నటుడు ఉన్న ఈ సినిమాలో, కేవలం అశ్లీలతనే నమ్ముకోవడం ఎంతవరకు కరెక్ట్ అని ఫ్యాన్స్ కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు.సినిమా అనేది ఒక కళ, అది ప్రజలపై ఎంతో ప్రభావం చూపిస్తుంది. అందుకే పాటల విషయంలో కూడా చిత్ర యూనిట్ బాధ్యతగా వ్యవహరించాలి. ఇక కేవలం వివాదాలతో సినిమాను జనాల్లోకి తీసుకెళ్లాలని చూడటం సరైన పద్ధతి కాదు. 'ఖణ: ది డెవిల్' చిత్ర యూనిట్ ఈ విమర్శలపై ఎలా స్పందిస్తుందో చూడాలి. ఇక మంచి కథ, కథనంతో కాకుండా ఇలాంటి వివాదాస్పద పాటలతో పాన్ ఇండియా మార్కెట్‌ను ఆకర్షించడం కష్టమేనని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# జోరు పెంచిన రాశి ఖన్నా.. మళ్లీ ఆ స్టార్ స్టేటస్ లభిస్తుందా?



టాలీవుడ్‌లో ఒకప్పుడు వరుస సినిమాలతో సందడి చేసిన రాశి ఖన్నా, ప్రస్తుతం తన సెకండ్ ఇన్నింగ్స్‌లో జోరు పెంచేందుకు సిద్ధమైంది. పవన్ కల్యాణ్ సరసన నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' ఈ నెల 19న విడుదల కానుండటంతో ఆమె ప్రమోషన్లలో బిజీగా ఉంది. ఈ సినిమాపై రాశి ఎన్నో ఆశలు పెట్టుకుంది. పవన్‌తో నటించాలన్న తన కల నెరవేరడమే కాకుండా, ఈ సినిమా తన కెరీర్‌ను మళ్లీ స్టార్ స్టేటస్ వైపు తీసుకెళ్తుందని ఆమె నమ్ముతోంది. ఆ వివరాలు చూద్దాం..నటిగా ఏ సినిమాకైనా కథ వినడం రాశి ఖన్నాకు అలవాటు. కానీ 'ఉస్తాద్ భగత్ సింగ్' విషయంలో మాత్రం ఆమె రూల్ మార్చుకుంది. పవన్ కల్యాణ్ సినిమా అనగానే మరో ఆలోచన లేకుండా వెంటనే ఓకే చెప్పేసిందట.సోమవారం హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో తన సినీ ప్రయాణం మొదలైనప్పటి నుండి ఆయన స్టార్‌డమ్ గురించి విన్నానని, ఒక్కసారైనా ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని అనుకున్నట్లు రాశి చెప్పుకొచ్చింది. దర్శకుడు హరీశ్ శంకర్ ముందే చెప్పినట్లుగా, పవన్ షెడ్యూల్స్ కోసం డేట్స్ సర్దుబాటు చేస్తూ కొన్నిసార్లు 24 గంటల షిఫ్టులు కూడా పని చేశానని ఆ మర్చిపోలేని అనుభవాలను గుర్తుచేసుకుంది.ఈ సినిమాలో రాశి ఖన్నా 'శ్లోక' అనే మోడ్రన్ అమ్మాయి పాత్రలో కనిపిస్తోంది. ఇది కేవలం యాక్షన్ సినిమా మాత్రమే కాదని, మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న కథ అని ఆమె వెల్లడించింది.ఇక ముఖ్యంగా పవన్ కల్యాణ్‌ను పాత 'గబ్బర్ సింగ్' తరహాలో వింటేజ్ లుక్‌లో చూస్తారని, అభిమానులకు అది పెద్ద విందు అని హింట్ ఇచ్చింది. ఇందులో పవన్‌తో కలిసి ఒక ఊపు ఊపే మాస్ సాంగ్‌లో కూడా రాశి మెరిసింది. ఈ చిత్రం తనకి టాలీవుడ్‌లో మళ్లీ ఒక బిగ్ బ్రేక్ ఇస్తుందనే నమ్మకంతో రాశి ఉంది.ఇక ఇంటర్వ్యూలో భాగంగా మరో ఆసక్తికరమైన విషయాన్ని రాశి వెల్లడించింది. పవన్ కల్యాణ్ తర్వాత కథ వినకుండా సినిమా చేసే ఛాన్స్ ఎవరికి ఇస్తారని అడగ్గా, ఏమాత్రం తడబడకుండా 'మహేష్ బాబు' పేరు చెప్పింది. మహేష్ బాబు సరసన ఒక స్టైలిష్ యాక్షన్ సినిమాలో నటించాలని తనకి చాలా కోరికగా ఉందని తన మనసులో మాట బయటపెట్టింది.ఇక పవన్ కల్యాణ్ తర్వాత ఆ స్పెషల్ ప్లేస్‌ను మహేష్ బాబుకే కేటాయించినట్లు క్లియర్ చేసేసింది. భవిష్యత్తులో ఈ క్రేజీ కాంబినేషన్ కుదిరితే రాశి ఆనందానికి అవధులు ఉండవు.ప్రస్తుతం రాశి ఖన్నా చేతిలో తమిళం, హిందీ ప్రాజెక్టులతో పాటు ఓటీటీ సిరీస్‌లు కూడా ఉన్నాయి. కానీ తెలుగులో మళ్లీ తన హవా కొనసాగించాలంటే 'ఉస్తాద్ భగత్ సింగ్' హిట్ అవ్వడం ఆమెకు చాలా కీలకం. పవన్ కల్యాణ్ సినిమా అంటే ఉండే క్రేజ్ ఆమెకు ప్లస్ అవుతుందనడంలో సందేహం లేదు. ఇక మరి ఈ సినిమాతో రాశి ఖన్నా మళ్లీ టాలీవుడ్ టాప్ లీగ్‌లోకి చేరుతుందో లేదో తెలియాలంటే ఈ నెల 19 వరకు ఆగాల్సిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM